




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



**WANTED**

**Office Computer Operator Posts : 2**

**Minimum Qualification : Degree**

Contract : SUBHODAYA EM HIGH SCHOOL, Krishna hotel centre, Azithsinghnagar, Vijayawada-15. Phone : 0866-2400915.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 215 | ది. 1-11-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 215 | Date : 1-11-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## పంటపొలాల్లో యుద్ధ ప్రాతిపదికన నీటి నిల్వలు మళ్లింపు

- శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24 గంటల్లో పూర్తి కార్యాచరణ
- ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
- తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి... ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని... పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు.

**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి..** మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరద ఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.

# జాప్యం లేకుండా రాజధాని నిర్మాణ పనులు జరగాలి

- నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి
- పెండింగులో ఉన్న రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి
- సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, అక్టోబరు 31 (వార్తాప్రభ) :** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు..** రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి

- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక
- పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి
- పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా
- ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్



**కాకినాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతటా ఉపసమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంట చేతికి వచ్చే సమయానికి తుపాను బారినపడింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయింది. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలి. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలి.

తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

**తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు..** ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి

## అజారుద్దీన్ అనే నేను..మంత్రిగా ప్రమాణం..

### శాఖల పై రేవంత్ నిర్ణయం..!!



**హైదరాబాద్, అక్టోబరు 31 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. అనూహ్య పరిణామాల వేళ రేవంత్ కేబినెట్ లో అజారుద్దీన్ మంత్రి అయ్యారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా అజారుద్దీన్ కు మంత్రి పదవి దక్కింది. రాజ్ భవన్ లో గవర్నర్ మంత్రిగా అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక.. అజారుద్దీన్ కు కేటాయించే శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరి మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. అజారుద్దీన్ ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి ఓడిపోయిన అజారుద్దీన్ కు..ఇప్పుడు అక్కడ ఉప ఎన్నిక వేళ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో సీటు ఆశించిన అజారుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేసారు. కోదండ రెడ్డి తో పాటుగా అజారుద్దీన్ పేరును గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలకు ఆమోదం లభించ లేదు. ఏదైనా సాంకేతిక కారణాలతో నిర్ణయం ఆగినా.. ఇతర కోటాలో ఆరు నెలల్లోగా అజారుద్దీన్ ను ఎమ్మెల్సీని చేయాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మంత్రిగా అవకాశం కల్పించారు. ఇక.. అజారుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు అయిన తరువాత అనేక రకాల చర్చలు తెర మీదకు వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో ఒక వర్గం ఓట్ల కోసమే అజారుద్దీన్ ను మంత్రి చేస్తున్నారంటూ బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నిక తరువాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీని పైన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అభిప్రాయం కోరారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో ముందుగా నిర్ణయించిన విధంగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరిగింది. సీఎం రేవంత్.. మంత్రులు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇక.. అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా మరో కీలక శాఖ అప్పగిస్తారని చెబుతున్నారు. ఈ రాత్రికి అజారుద్దీన్ శాఖ పైన అధికారికంగా ఉత్తర్వుల ను జారీ చేయనున్నారు. ఇప్పుడు కేబినెట్ లో మరో రెండు బెర్తులు ఖాళీ ఉన్నాయి. డిసెంబర్ లో పూర్తి స్థాయిలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరి మంత్రి పదవులకు ఉద్వాసన లేక పోయిన శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. చూడాలి ఈ రాత్రి కి ఏమవుతుందో..

## అధికార పక్షం అవినీతి పై విరుచుకుపడిన వైసీపీ

- చిన్న చిన్న పనులకు లక్షల్లో బిల్లులు దోచేస్తున్నారని ప్రశ్నించిన వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ
- చైర్మన్ కాకుండా వైస్ చైర్మన్ స్పందించడంతో అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రతిపక్షం
- ప్రతి విషయానికి వైస్ చైర్మన్ పెత్తనం ఏంటని వైసీపీ ఫ్లోర్ లీడర్ అసహనం
- చైర్మన్ చిట్టిబాబో శ్రీనివాస వో తేల్చుకోవాలని వ్యంగ్యాస్త్రాలు స్పందించిన వైసిపి
- కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వ్యాగుద్ధం





**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 31 (వార్తాప్రభ) :** కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. కౌన్సిల్ హాలులో సాధారణ సమావేశం చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎజెండాలోని అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు మాట్లాడుతూ కొండపల్లి జగనన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలనీని మ్యాపింగ్ చేసి వారి సమస్యలు పరిష్కరించాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు కలుగజేసుకుని వైసీపీ హయాంలో మౌలిక సౌకర్యాలు కల్పించలేక పోయారని, తాము సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులను టీడీపీ వార్డులకే కేటాయిస్తున్నారని గుంజ శ్రీనివాసు ఆరోపించారు. వైసీపీ హయాంలో అభివృద్ధి మొత్తం వైసీపీ వార్డుల్లో చేసుకుని టీడీపీ వార్డులను అన్యాయం చేశారని చుట్టుకుదురు బదులిచ్చారు. దీనిపై వైస్ చైర్మన్, వైసీపీ ఫ్లోర్ లీడర్ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. చైర్మన్ చిట్టిబాబు కలుగజేసుకుని ఇద్దరినీ వారించారు. ప్రతి విషయానికి నేనున్నానని వైస్ చైర్మన్ కలుగజేసుకోవడంతో గుంజ శ్రీనివాసు అసహనం వ్యక్తం చేశారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సమాధానాలు చెప్పకుండా వైస్ చైర్మన్ స్పందించడం ఏమిటని ప్రశ్నించారు. చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబో? చుట్టుకుదురు శ్రీనివాసరావో? అర్ధం కావడం లేదన్నారు. చైర్మన్ కుర్చీలో కూర్చోవాలని కోరుకుంటున్న వైస్ చైర్మన్ చుట్టుకుదురుకు ఆ అవకాశం ఇవ్వాలని గుంజ కోరారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ చిట్టిబాబు సమాధానం చెప్పలేకపోతే ఆయన సభ్యుల మధ్య కూర్చుని వైస్ చైర్మన్ చుట్టుకుదురును చైర్మన్ కుర్చీలో కూర్చోనివ్వాలని వ్యంగ్యాస్త్రం సంధించారు. అలాగే కొండపల్లి మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ ఎప్పుడు జరుపుతారని గుంజ ప్రశ్నించారు. చైర్మన్ చిట్టిబాబు స్పందిస్తూ మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కొంతమంది చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. దీనిపై గుంజ మాట్లాడుతూ కొంతమంది ఆరోపణలు చేయలేదని, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావే అవినీతి ఆరోపణలు చేశారని, ప్రముఖ దినపత్రికల్లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయన్నారు. కాగా అవినీతి జరగలేదని వైస్ చైర్మన్ నివృత్తి చేసుకున్నారని, విజిలెన్స్ విచారణ అవసరం లేదని చైర్మన్ చిట్టిబాబు వివరించారు. సభ్యులందరూ కోరితే ఏ విచారణకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దామన్నారు. అందరి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేద్దామని చెప్పారు.

## ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష

- బెల్ట్‌షాపులపై దాడులు మరింత బలంగా చేయాలని ఆదేశం
- సురక్షా యాప్‌కి ప్రజల నుండి విశేష స్పందన లభించిదన్న మీనా

**అమరావతి,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పనితీరు పట్ల మంత్రి కొల్లు రవీంద్ర సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల్లో అవగాహన పెంచడంలో, అక్రమ మద్యం నిర్మూలనలో శాఖ తీసుకుంటున్న చర్యలను మంత్రి ప్రశంసించారు. మంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపట్టిన సురక్షా యాప్ ద్వారా ప్రజలు స్వయంగా తమ మద్యం నిజమైనదో కాదో తెలుసుకుంటున్నారు. ఇది మంచి మార్పు. అక్రమ మద్యం, బెల్ట్‌షాపులపై దాడులు మరింత తీవ్రంగా చేయాలి" అని అన్నారు. అన్ని జిల్లాల్లో కఠినంగా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

**సురక్షా యాప్‌కి ప్రజల విశేష ఆదరణ: మీనా ..** సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ( జి ఏ డి– పొలిటికల్, అబ్కారీ, మైనింగ్) ముఖేష్‌కుమార్ మీనా, అబ్కారీ కమీషనర్ చామకూరి శ్రీధర్ ఎక్సైజ్ శాఖ పనితీరు గురించి వివరించారు. ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ కి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. అక్టోబర్ 30 నాటికి ఈ యాప్ 1.69 లక్షల డౌన్‌లోడ్లు, 4,60,415 బాటిల్ స్కాన్లు నమోదయ్యాయని తెలిపారు. ప్రతి మద్యం దుకాణం, బార్‌లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి షాపు ద్వారా 1,000 కర పత్రాలు పంపిణీ చేయడంతో పాటు రెండు పోస్టర్లు ప్రదర్శించారని అధికారులు వివరించారు. యాప్ ద్వారా స్కాన్ చేసిన తర్వాతే బాటిల్ విక్రయం జరగాలని అన్ని రీటైల్ దుకాణాలకు



సూచనలు జారీ చేసినట్టు తెలిపారు.

**25 జిల్లాలు ఐడీ మద్యం రహితంగా ప్రకటింపు..** ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ నావోదయం 2.0 కార్యక్రమం పురోగతిని వివరించారు. రాష్ట్రంలోని 25 జిల్లాలను ఇప్పటికే ఐడీ లిక్కర్ రహితంగా ప్రకటించినట్టు తెలిపారు. త్వరలో కాకినాడ జిల్లా కూడా అదే స్థాయిని చేరుకుంటుందని చెప్పారు. ఇటీవల బయటపడిన కల్తీ మద్యం రాకెట్ కేసు దర్యాప్తు కూడా కొనసాగుతుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

**అధికారుల కృషికి మంత్రి ప్రశంస..** మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, న్యాయబద్ధమైన వ్యాపార రక్షణే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. టెక్నాలజీ ఆధారంగా పారదర్శకతను పెంపొందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

## మల్లవోలు గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సూచనలతోఎస్.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగనగేశ్వరరావు సహాయ సహకారాలతో గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో నిరుపేదలకు 100 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడసల మోహన్ త్రినాధ్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న నాగేశ్వరరావు గారు సమాజానికి ఆదర్శం. ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి ఆపదలో ఉన్న ప్రజలకు సహాయ సహకారాలు అందించాలి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముద్దినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషం. నా వంతుగా కూడా ప్రజలకు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో ముంగర వీరబాబు ప్రతిపాటి శివ లింగినేని శివరాం తదితరులు పాల్గొన్నారు

## ఐ వి ఎఫ్ కో ఆర్డినేటర్ గా చక్కా సూర్యప్రకాష్




**జగ్గయ్యపేట,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ఐ వి ఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ గా జగ్గయ్యపేట కు చెందిన చక్కా సూర్యప్రకాష్ ను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవి అప్పగించిన ఐ వి ఎఫ్ జాతీయ నాయకుడు ఉప్పల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొంట్ల రామ్మోహనరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.వివిధ రంగాల ప్రముఖులు చక్కా సూర్యప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కప్పలదొడ్డి లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో శుక్రవారం నాడు సిమెంట్ రోడ్డు నిర్మాణం గ్రామ సర్పంచ్ యక్కల మాధవి ఎంఎ టీసీ సభ్యులు పేరిశెట్టి తేజవతి చేతుల మీదగా నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కప్పలదొడ్డి గ్రామానికి ఇంచుమించు 3000 మీటర్ల దాకా సిసి రోడ్లు నిర్మాణం చేయవలసి ఉండటం గురించి జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము కు విన్నవించిన వెంటనే వారు చూపిన ప్రోత్సాహం తో జడ్పిటిసి గూడూరు మెంబెర్ వేముల రంగ సురేష్ ఆధ్వర్యంలో వరకు గ్రామానికి 35 లక్షలు నిధులు కేటాయించడం మాకు ఎంతో ఆనందాన్ని ఇవ్వటమే కాకుండా గ్రామ అభివృద్ధికి భాగస్వాములైనందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మని గ్రామ సర్పంచ్ తెలపడం జరిగింది. మున్ముందు మరిన్ని సిసి రోడ్లకు నిధులు అందించాలని గ్రామస్తులు విన్నపించుకున్నారు.

## వరద బాధిత మత్స్యకారులకు సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం

**- నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన రాష్ట్ర ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** తుఫాను ప్రభావంతో పట్టణ పరిధిలోని 17వ వార్డులో అకాల వర్షాలు,వరదల కారణంగా పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న మత్స్యకార కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున ఆహార సహాయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మం డవ కృష్ణకుమారి, ఆర్డీవో కే బాలకృష్ణ,ఎమ్మార్వో నూతక్కి కిషోర్, మున్సిపల్ కమిషనర్ కే లోవరాజు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము వార్డు కౌన్సిలర్లు, స్థానిక అధికారులు, కూటమి నేతలతో కలిసి 100 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపి ణీ చేశారు.ఈ కిట్లలో వంట నూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు మరియు 50 కేజీల బియ్యం బ్యాగు ఉన్నాయి.ఈ సందర్భం గా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టు బడి ఉంది. వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబా నికి అవసరమైన సహాయం అందించేందుకు మేము ముందుంటాం అని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులు ఈ సహాయాన్ని స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకలు..

- చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- "చెంచల్ బాబు యాదవ్ ప్రజాసేవలో ఆదర్శప్రాయుడు" అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రశంసలు
- రాజకీయరంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష





**ఉదయగిరి,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ఉదయగిరి మండల కేంద్రంలో మాజీ జడ్పీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానుల నడుమ ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, చెంచల్ బాబు యాదవ్ కి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ ం చెంచల్ బాబు యాదవ్ గారు రాజకీయరంగంలో విశేష సేవలందించిన నాయకుడని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజా సేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, యువ నాయకులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. అలాగే చెంచల్ బాబు యాదవ్ భవిష్యత్తులో రాజకీయరంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి పూలమాలలతో సన్మానించడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే పంతం నానాజీ

**-మొంథా తుఫాన్ బాధితులకు తక్షణ సహాయం**



**కాకినాడ రూరల్/కరప,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** 'మొంథా' తుఫాన్ సృష్టించిన బీభత్సం కారణంగా కకావికలమైన మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడింది. తుఫాన్ తీరం దాటిన వెంటనే సహాయక చర్యలను వేగవంతం చేస్తూ, బాధితులకు ఉపశమనం కలిగించేందుకు కూటమి ప్రభుత్వం స్వయంగా రంగంలోకి దిగింది. కరప మండలం ఉప్పలంక గ్రామంలో, తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన 840 మంది మత్స్యకార కుటుంబాలకు అత్యవసర నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎంతగా కట్టుబడి ఉందో చాటిచెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రతి బాధిత కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగ్, కిలో కందిపప్పు,లీటర్ పామ్ ఆయిల్,కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళా దుంపలు,కిలో పంచదారతో కూడిన భారీ కిట్‌ను ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా అందించిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.అలాగే ఉదయం కాకినాడ కుంబాభిషేకం రేవు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాభత్తుల రాజశేఖరంలు బియ్యం, నిత్యవసరాలు పంపిణీలో కూడా పాల్గొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఈ సకాల సహాయంపై స్థానిక ప్రజలు, మత్స్యకార కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సహాయక కార్యక్రమం ప్రభుత్వ చిత్తశుద్ధికి, ప్రజా ప్రతినిధుల బాధ్యతాయుతమైన వైఖరికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, తహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ కూటమి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు,పితాని లీలా,శిరంగు శ్రీనివాస్, ముద్రగడ్డ రమేష్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, సంగాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాసాంద్రుడు గిరిబాబు వల్లభనేని పుట్టినరోజు పండుగే అందరికీ





**విస్సన్నపేట,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు ప్రవాసాం ధ్రుడు వల్లభనేని గిరిబాబు జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత కోరుకున్న కోరి కలు తీర్చే కొంగుబంగారం పుట్రెల మారెమ్మ అమ్మ వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కమ్మ సేవా సమితి కళ్యాణ మండపంలో ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని గిరిబాబు తో సంయుక్తంగా ప్రారంభించారు. లయన్స్ సభ్యు లు డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, జాన్ బాబు పాల్గొన్నారు. అనం తరం భారీ ఎత్తున జరిగిన జన్మదిన వేడుకలలో కుటుంబ సభ్యులతో పాటు కూటమి పార్టీల సభ్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలుగు తమ్ముళ్లు గజమాలతో సత్కరించారు.మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఏవో ప్రసాద్, ఆర్ ఐ సుజాత,మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజా, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, గరిమెళ్ళ భాస్కరరావు చెన్నా రావు లయన్ జువ్వ అప్పారావు, వేగి నవీన్, విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షుడు కే బద్రీనాథ్, తెల్ల దేవరపల్లి సహకార సంఘ అధ్య క్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, తాతకుంట్ల టిడిపి గ్రామ పార్టీ అధ్య క్షులు పులపాక శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు విసన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, కాకర్ల అప్పారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. విందు కార్యక్రమంలో 6000 మంది పాల్గొని గిరిబాబుకి తమ ఆశీస్సులు అందించారు.

## శారద విద్యా సంస్థలకు జాతీయ స్థాయిలో గౌరవం

**-టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో విజేత వసుధ**



**విజయవాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** మొగల్రాజపురంలో ఉన్న శారద విద్యా సంస్థలకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. జూనియర్ ఇంటర్ విద్యార్థిని కె. వసుధ "స్టేట్ లెవెల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్" పోటీల్లో అసాధారణ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో గర్వాన్ని కలిగించింది. శారద విద్యా సంస్థల చైర్మన్ డా. వై. రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి, కళాశాల అడ్వైజర్ ఈ ఎస్ ఆర్. కె. ప్రసాద్, కళాశాల జిఎం జివి రావు ఈ సందర్భంగా వసుధకు అభినందనలు తెలిపారు. విద్యార్థిని వసుధ కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. కఠినమైన పోటీలో వసుధ తన అద్భుత ప్రతిభతో ముందంజ వేసి చాంపియన్‌గా నిలిచింది. ఆమె ప్రదర్శనపై జడ్జిలు ప్రశంసలు కురిపించారు. శారద విద్యా సంస్థలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీమ్, సిబ్బంది, కోచ్‌లు విద్యార్థిని వసుధ విజయాన్ని గర్వంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. రమేష్ బాబు మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయి. శారద విద్యా సంస్థలు విద్యతోపాటు క్రీడలలోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ముందంజలో ఉంటాయి" అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి మాట్లాడుతూ, "విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక రంగాల్లో రాణించాలని సంస్థ ప్రత్యేక శిక్షణలు అందిస్తోంది" అని తెలిపారు. విజేత వసుధను గౌరవించిన విద్యా సంస్థ నిర్వాహకులు ఆమెకు ప్రత్యేక పురస్కారం అందజేశారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మొంథా తుఫాను బాధితులకు బియ్యం నిత్యావసర సరుకులు ఉచిత పంపిణీ





**గన్నవరం,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం, పెద్ద ఆవుటపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు, స్థానిక రేషన్ షాపు నందు గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మున్న రామకృష్ణ, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ సెక్రటరీ కుందేటి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గొట్టుముక్కల కృష్ణారావు, మాజీ పాలకేంద్ర అధ్యక్షులు యార్లగడ్డ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నారా రోహిత్ కు యార్లగడ్డ ఆశీర్వచనాలు



**గన్నవరం,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుని కుమారుడు సినీ నటుడు, నారా రోహిత్ వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోహిత్ శిరీష దంపతులను ఆశీర్వదించారు. నారా రోహిత్, శిరీష ల వివాహం గురువారం రాత్రి హైదరాబాదులోని అజీజ్ నగర్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఈ వివాహంతో ఒక్కటవుతున్న నారా రోహిత్, శిరీష దంపతుల వైవాహిక జీవితం నిండునూరేళ్ళు సాగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ తోనూ, ఈ కార్యక్రమానికి హాజరైన సహచర ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పులవర్తి నాని, బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి దేవినేని ఉమా తదితర నాయకులతో యార్లగడ్డ ముచ్చటించారు.

## ఆల్ ది బెస్ట్ చెప్పిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు




**విస్సన్నపేట,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 69 వ ఎస్ సి ఎఫ్ క్రీడలలో భాగంగా 9 మండలాల డివిజన్ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలో అండర్ 14 మరియు 17 బాలురు బాలికల విభాగాలలో నరసాపురం హైస్కూల్ విద్యార్థులు గన్నవరంలోని జరిగే జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఆటల పోటీలలో పాల్గొనే వారికి ఆర్.బి.ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అభినందనలు తెలిపారు. సీనియర్ విభా గంలో సిహెచ్ మున్న టెన్త్ క్లాస్, ఎన్. కుమార్ బాబు ఎం. శరణ్య 4. ఎన్. కృష్ణవేణి నైన్త్ క్లాస్ విద్యార్థులు జూనియర్స్ విభాగంలో ఎనిమి దవ తరగతికి చెందిన వి చందు,నాగ విష్ణువర్ధన్, ఎం లావణ్య,ఎస్ చంద్రికలు తదితర క్రీడాకారులు గన్నవరంలో ని కిషోర్ ఇండోర్ స్టేడి యంలో శనివారం జరగబోయే బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి క్రీడలలో పా ల్గొనటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభలత, ఉపాధ్యాయులు పీవీ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ లు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గానికి వైయస్ షర్మిల రాక

**-రైతులను పరామర్శించనున్న పిసీసీ చీఫ్**



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ఇటీవల తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులను పరామర్శించేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం పెడన నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు గన్నవరం నుంచి బయలుదేరి ఉదయం 11 గంటలకు పెడన చేరుకోనున్నారు. పంటల నష్టం తీవ్రంగా నమోదైన ప్రాంతాలను స్వయంగా పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకోనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. షర్మిల పర్యటనకు సంబంధించి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శౌంఠి నాగరాజు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు కార్యకర్తలు షర్మిల పర్యటన విజయవంతం చేయాలని నాగరాజు కోరారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు..

- మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించాలని కార్మికుల లోకానికి పిలుపు...
- జిల్లా ఎఐటీయుసి కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్




**రాజాం,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని, ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని ఇప్పుడు 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుదని శుక్రవారం పాత బస్టాండ్ ఆవరణంలో మోటార్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద లో జెండా ఆవిష్కరణ ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా బ్రిటిష్ కాలంలో కార్మికుల చేత రోజుకు సుమారు 15 గంటలు పని చేయించుకుని వారి శ్రమను దోచుకున్న బ్రిటిష్ వారి విధానాలను అవలంబిస్తూ కార్మికుల శ్రమని కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేయడానికి తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం కార్మిక వర్గం మోసగించడమేనని దౌర్భా గ్యమని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలానే కొనసాగించాలని నేను యెడల ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకరాజు, తౌడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**దుండిగల్, అక్టోబర్ 31, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపెట్ కె.వి.ఆర్ వ్యాలీ లోని రోడ్ నెం. 8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం పైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఈ సందర్భంగా వారి సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను ఆకట్టుకున్న గుజరాత్ హస్తకళ ఉత్పత్తులు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా నిర్వహిస్తున్న గుజరాత్ హస్తకళా ఉత్పత్తులు అద్దాల డ్రెస్ మెటీరియల్స్,బండిని చీరలు,పటోళ్ల చీరలు,కార్పెట్స్,తోలు బెల్టులు,బ్యాగ్లు,మరెన్నో ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి.శ్రీకాకుళం నుండి విచ్చేసిన నాట్య గురువులు శైలజ శిష్య బృందం మూషిక వాహన,వాణిగణపతి,పుష్పాంజలి,శివోహం,కదిలే నర్సింహుడు, జయ జనార్ధన,ఆత్మరామా, వందేహం,భావములోన,ఓం సర్వాణి,గోవిందనామాలు,అదిగో అల్లదిగో,లలిత హారతి,కొలువైతి వరంగశాయి అంశాలను తేజేశ్వర్ రావు,కీర్తన, డింపుల్, పూజిత,విమల, త్రయంతీ,ప్రణవి,హమాన్య మలర్,ఢిల్లేశ్వరి,గుణీశ, ధన్విక, అంజనా శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఇబ్రహీంపట్నం ఎస్సై అత్యుత్సాహం

### *షాపులు బంద్ చేయలేదని వ్యాపారస్తులను చితకబాదిన ఎస్ఐ అదేంటని ప్రశ్నించిన ప్రజా ప్రతినిధి పై దురుసు ప్రవర్తన*



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి): తాను చెప్పిన వెంటనే షాపులు బంద్ చేయలేదని వ్యాపారస్తు లను ఎస్సై చితకబాదిన సంఘటన ఇబ్రహీంపట్నంలో చోటుచేసుకుంది. లభించిన సమాచారం మెరకు ఇబ్రహీంపట్నంలో ఎస్సైగా రెండు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. గురువారం రాత్రి గస్తి నిర్వహిస్తుండగా సమయం దాటిపోయింది వ్యాపార సముదాయాలు మూసేయాలని షాప్ ల వద్ద హడావుడి చేశారు. సర్దుకొని షాపులు బంద్ చేస్తుండగా ఇంకా బంద్ చేయలేదా.. నా మాటంటే లెక్కలేదా అంటూ లాఠీ తీసుకొని పని చేస్తున యువకులను చితక బజారు. ఇదేవిధంగా అనేక షాప్ లో వద్ద పనిచేస్తున్న కార్మికులను లాఠీతో కొట్టారు. కొందరికి గాయాలయ్యాయి. ఇదేంటని ప్రశ్నించిన ప్రజాప్రతినిధి పై కూడా ఎస్సై దురుసుగా ప్రవర్తించారు. దీంతో న్యాయపోరాటానికి సిద్ధమవుతున్న అధికారపక్ష ప్రజా ప్రతినిధి.పోలీసులకు కొట్టే హక్కు ఎవరిచ్చారు అని పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు సిద్ధమవుతున్న షాపుల యాజమాన్యలు. సమయం దాటిపోతే చర్యలు తీసుకోవాలి గానీ ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించినఎస్సై తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు



**కాకినాడ, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలు కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం కాకినాడ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం, భానుగుడి జంక్షన్ వరకు కొవ్వొత్తులతో "క్యాండిల్ ర్యాలీ" నిర్వహించబడినది.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది అమరవీరుల స్థూపం వద్ద కు వెళ్లి అమరవీరుల యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళి అర్పించడం జరిగింది అనంతరం మళ్లీ ర్యాలీగా భానుగుడి జంక్షన్ వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో కాకినాడ జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్,ఏఆర్ అడిషనల్ ఎస్పి ఎస్. శ్రీనివాస్,ఏఆర్ డిఎస్పి వి. శ్రీహరిరావ్, ఆర్ఐ మూర్తి, కాకినాడ వన్ టౌన్, పోర్ట్, కాకినాడ రూరల్, ట్రాఫిక్ , సర్పవరం, సర్పవరం, సీఐలు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సత్యమూర్తి, ఎస్సైలు,ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## సీఎం ప్రజావాణి చొరవతో బాలిక సౌమ్యకు పునర్జన్మ

● రూ. 9 లక్షల ఆర్థిక సహాయం అందించిన సీఎం ప్రజావాణి ● సీఎం రేవంత్ రెడ్డి, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి, నోడల్ ఆఫీసర్ దివ్య లకు ధన్యవాదాలు తెలిపిన బాలిక తల్లిదండ్రులు

హైదరాబాద్, **అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి ప్రజావాణి చొరవతో బాలిక సౌమ్యకు పునర్జన్మ లభించింది. ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న సౌమ్యకు సీఎం ప్రజావాణి కొండంత అండగా నిలిచి ఆ బాలిక చికిత్సకు అవసరమైన రూ. 9 లక్షలు ఆర్థిక సాయం సమకూర్చి ఆ బాలిక నిండు ఆరోగ్యంతో ఉండేందుకు సహకారాన్ని అందించింది.శుక్రవారం ప్రజాభవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణికి సౌమ్య తన తండ్రి తల్లిదండ్రులతో కలిసి వచ్చి సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చల్లని దీవెనలు తన ఆయుష్షును పెంచిందని సౌమ్య సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణిలో సౌమ్యకు రూ. 4 లక్షల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును చిన్నారెడ్డి, దివ్య అందించారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టి ( సెర్ప్ ) నుంచి మరో రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని సౌమ్యకు అందించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు ఆసుపత్రిలో శస్త్రచికిత్స విజయవంతమైంది.జనగాం జిల్లా వెంకిర్యాల గ్రామానికి చెందిన ఈర్ల శ్రీనివాస్, అనురాధ తమ కుమార్తె సౌమ్య



అనారోగ్య సమస్యను రెండు నెలల క్రితం సీఎం ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చారు. తల్లి అనురాధ స్వయం సహాయక గ్రూపు సభ్యురాలు కాగా తండ్రి ఈర్ల శ్రీనివాస్ సన్నకారు రైతు. సౌమ్య దీనస్థితి గమనించి సీఎం ప్రజావాణి అండగా నిలిచింది.

## గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు చేపలపెంపకం దోహదం

● చేపల పెంపకంతో బహుళ ప్రయోజనాలు ● జలవనరులు నిత్యం సజీవంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలి ● ప్రతిఒక్కరు గ్రామీణ జలసంపద సంరక్షణకు కృషి చేయాలి ఎమ్మెల్యే కూనంనేని ● సింగభూపాలెం చెరువులో 74100 చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**/సుజాతనగర్ : గ్రామీణ ప్రజల ఆర్థిక వ్యవస్థ బలపడేందుకు చేపల పెంపకం దోహదపడుతుందని, సొసైటీలుగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లోని చేపల చెరువులను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సుజాతనగర్ మండలం, సింగభూపాలెం చెరువులో మత్యశాఖ మంజూరు చేసిన 74100 చేపపిల్లలను శుక్రవారం అయన చెరువులో విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని, చేపల పెంపకం ద్వారా రైతులు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. ప్రతి చెరువు సజీవంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. చేపలపెంపకం ద్వారా ఆర్థికాభోద్పాటు మాత్రమే కాకుండా వాతావరణ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్థానిక మత్స్యకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మత్యశాఖ జిల్లా అధికారి అహ్మద్ ఇంతియాజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, వివిధశాఖల అధికారులు కిషన్, బి శ్రీనివాస్, సీఐ, రాయల వెంకటేశ్వరరావు, ఎస్ ఐ,రమాదేవి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు తాళ్లూరి పాపారావు ధర్మారావు , వీర్ల మల్లేష్ బొడ్డు కేశరావు వీర్ల దుర్గాప్రసాద్ సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిబోయిన రామస్వామి యాదవ్ నేతృత్వంలో ఇందిరా మరియు పటేల్ లకు ఘన నివాళి

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రక్కన గల భవిత కేంద్రంనందు వల్లభాయ్ పటేల్ జయంతి మరియు ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్యగారు విచ్చేసి విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్ళు, ఎరేజర్లు,బిస్కెట్లు,పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలగునవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మరియు ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడు అని కొనియాడారు.ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారు.ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్ గా కూడా వ్యవహరించారు.వారిని మహాత్మాగాంధీగారు సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు.ఆయన స్వాతంత్ర్యానంతరం 500 లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారు.అలాగే జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదే అని పేర్కొన్నారు.భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా మరియు కేంద్ర హెూం శాఖామాత్యులుగా ఈ దేశానికి విశేషమైన సేవలు అందించారు.ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారు.ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు.పేదల పెన్నిధి బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతియైన ఇందిరాగాంధీగారు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా,కేంద్ర మంత్రిగా,ప్రధానమంత్రిగా మరియు అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి మరియు అలీన దేశాలకు విశేషమైన సేవలు అందించారు అని కొనియాడారు.ఆవిడ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజ భరణాలు రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది.ఆవిడ మన దేశం రక్షణరంగంలో పటిష్టత



పొందడం కొరకు అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు.ఆవిడ ఉగ్రవాదాన్ని,వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేశారు.పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారు.పేదల సంక్షేమానికి 'గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఈ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు.ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి.ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు.ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు.ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారు. పటేల్ మరియు ఇందిరాగాంధీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి" తెలిపారు.ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్,కృష్ణ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ.




**చల్లపల్లి: అవనిగడ్డ: అక్టోబర్ 31(వార్తాప్రభ ప్రతినిధి)** భారత ఉప ప్రధాని , ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి,జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా చల్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం యూనిటీ ర్యాలీ నిర్వహించారు.చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ ఎన్టీఆర్ పార్క్ వద్ద నుంచి ప్రధాన సెంటర్ వరకు జరిగింది.ఈసందర్భంగా చల్లపల్లి సిఐ ఈశ్వరరావు ర్యాలీ నుద్దేశించి ప్రసంగిస్తూ ఒకే దేశం – ఒకే పాలన నినాదంతో స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఉన్న అనేక సంస్థానాలను దేశంలో ఏకంచేసి అఖండ భారతావనిని నిర్మించిన ఆనాటి భారత ఉప ప్రధాని ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను స్మరించుకోవడమే రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ఉద్దేశ్యమ న్నారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వివిధ వర్గాల ప్రతినిధులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం

**నారాయణపేట అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హోజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ అన్నారు.అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు.

## త్రివేణి పాఠశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా భారత ఐక్యతకర్త, లోహపురుషుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని శుక్రవారం కొత్తగూడెం త్రివేణి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి జగదీశ్ ప్రధాన అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "సర్దార్ పటేల్ భారత ఐక్యతకు చిహ్నం ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతివిద్యార్థి అనుసరించాలి" అన్నారు. "దేశ సమగ్రతను కాపాడటంలో పటేల్ పాత్ర అపారమైనది అని మనమూ ఐక్యత, సేవా భావంతో ముందుకు సాగితేనే నిజమైన దేశభక్తులం అవుతాం" అని తెలిపారుఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నాటికలు, నినాదాలు ప్రదర్శించి ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, నారయణ మూర్తి, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి నేత రవికుమార్ యాదవ్ పిలుపు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 31 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ నాయకులు,స్థానిక నేతలు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే,అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ప్రజలతో మమేకమవుతూ,జనహృదయాలను గెలుచుకుంటూ సాగిన పాదయాత్రలో కాంగ్రెస్,బీఆర్ఎస్,మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను,జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే,సేవాభావంతో ఉన్న అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలన్నారు.రాష్ట్ర ప్రజలు నిజమైన అభివృద్ధి కోరుకుంటే కమలం గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్,అనిల్ గౌడ్,స్వామి గౌడ్,నరేందర్ యాదవ్,నరసింహరాజు,వరలక్ష్మి,ధీరజ్,అన్సారీ,దినేష్ యాదవ్,రాఘవేంద్ర,మోహన్ రెడ్డి,దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్,విజయ్,మహేష్,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ ఇంచార్జ్‌లు,ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుపాను బాధిత కుటుంబాలను ఆదుకోండి: కార్పోరేట్ సంస్థలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



**హైదరాబాద్ , అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొంథా తుపానుతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ఆపన్న హస్తం అందించాల్సిందిగా పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లోని పౌరులు, రైతుల కోసం సహాయ, పునరావాస శిబిరాలు నిర్వహించాలని పలు సంస్థలకు లేఖలు రాసారు. సామాజిక బాధ్యతగా నిత్యావసర వస్తువులు, ఔషధాలు, వైద్య సహాయం అందించాని శ్రీధర్ బాబు కోరారు. ఆపత్కాలంలో వారికి అండగా నిలిచి చితికిన కుటుంబాలను తిరిగి నిలబెట్టాలని ఆయన పేర్కొన్నారు. పొలాల్లోని పంటలు వరదలకు దెబ్బతిన్నాయని, మార్కెట్లకు తరలించిన ధాన్యం, మక్కలు వాన నీటిలో తడిసాయని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం అందించే సాయంతో పాటు ప్రైవేటు సంస్థల కూడా తమ వంతు సహకారం అందిస్తే అకాల వర్షాలతో నష్టపోయినవారు త్వరగా కోలుకుంటారని శ్రీధర్ బాబు అన్నారు.

# ఎడిటోరియల్

## కూటమితో ఫైటింగ్ కి వైసీపీ రెడీగా ఉందా ?

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు కొత్త ఏడాదిలో జరుగుతాయి. నిజానికి ఈపాటికే మున్సిపాలిటీలు కార్పోరేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చి ఉండాలి. కానీ 2026 మార్చి దాకా వాటి పదవీ కాలం ఉంది ముందే ఎందుకు జరపాలి అన్న పార్టీలో కీలక నేతల ఆలోచనల మేరకు ఆగారు అని అంటున్నారు ఇక మార్చిలో బడ్జెట్ తరువాత స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తారు అని అంటున్నారు. ఈ మేరకు కూటమి అయితే పూర్తి సన్నద్ధంగా ఉంది అని అంటున్నారు.లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి కూటమి ప్రభుత్వం తన ఏర్పాట్లలో తాను ఉంది. వచ్చే ఏడాది ఎన్నికలు అంటే దగ్గర దగ్గర రెండేళ్ళకు కూటమి ప్రభుత్వం చేరువ అవుతుంది. దాంతో ప్రజలలో తమ మీద మంచి అభిప్రాయం ఉంది అని 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వారి మద్దతు అభిమానం అదే మాదిరిగా ప్రజల మనసులో ఉందని చాటి చెప్పడానికి స్థానిక ఎన్నికలు కంటే మించిన సాధనం అయితే కూటమికి వేరొకటి లేదు. పైగా మూడు పార్టీలు కలసి ఉన్నాయి. చేతిలో అధికారం ఉంది. ఇంత మంచి వాతావరణాన్ని ఉపయోగించుకోవడమే కూటమి కర్తవ్యం అని అంటున్నారు. ఇక ఏపీలో ఉన్న మొత్తం ఇరవై ఆరు జిల్లాలలో రాజకీయ పరిస్థితులను స్థానికంగా ఉన్న లెక్కలను ఇప్పటి నుంచే కూటమి పార్టీలు బేరీజు వేసుకుంటున్నాయి. ప్రజలకు తాము చేసిన మంచిని ఒక వైపు బలంగా ప్రచారం చేసుకుంటూనే సంస్థాగతంగా ఉన్న చిన్న లోపాలను సవరించుకునే పనిలో పడ్డాయి. ఇక అధికారుల బదిలీలు కీలక స్థానలలో కీలక సిబ్బందిని నియమించుకోవడం వంటివి ఇప్పటి నుంచే జరిగిపోతోంది అని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని కూటమి పెద్దలు పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి బంపర్ విక్టరీ కొట్టింది. ఈసారి సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ అన్నది కూటమి నినాదంగా ఉందని అంటున్నారు. ఇక ఏకైక విపక్షంగా ఏపీలో ఉన్న వైసీపీ అయితే స్థానిక ఎన్నికల కోసం ఏ మేరకు సన్నద్ధంగా ఉంది అన్నది ఇంకా చూడాల్సి ఉంది అని అంటున్నారు. పార్టీ అధినాయకత్వం అయితే కమిటీలను బూత్ లెవెల్ దాకా వేయాలని ఆదేశించింది. నియోజకర్గం స్థాయి దాకా హైకమాండ్ పార్టీ నియామకాలు పూర్తి చేసింది. మండల వార్డు బూత్ లెవెల్ దాకా కార్యవర్గాలు చేసి పార్టీని జోరెత్తించాలని అధినాయకత్వం పదే పదే చెబుతూ వస్తోంది. డిసెంబర్ నాటికి ఇవన్నీ పూర్తి కావాలని డెడ్ లైన్ పెట్టింది. ఇదంతా స్థానిక ఎన్నికల కోసమే అని అంటున్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి చంద్రశేఖర్, కార్పొరేషన్ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపఠానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (జెనరల్) ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న భారతదేశ గొప్ప నాయకుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఎందుకంటే 562 సంస్థానాలను ఏకం చేసి భారతదేశాన్ని ఐక్యతా బంధంలోకి తీసుకువచ్చారుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణ మూర్తి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, మేనేజర్ ప్రభావతి, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్లికి తల్లి బోధ



అల్లరిని మానుకుని
మల్లె సొగసు అద్దుకుని
ఎల్లరికి స్ఫూర్తిగా
ఉండాలి గొప్పగా
ఎంచక్కా చదువుకుని
మంచి పేరు తెచ్చుకుని
గౌరవం తేవాలి
ఊరు పేరు నిలపాలి
అక్షరాలు రాసుకుని
తలరాతలు మార్చుకుని
అందలం ఎక్కాలి
మకుటం ధరించాలి
మేలి దారి కోరుకుని
పసిడి భవిత ఎన్నుకుని
మిన్నగా బ్రతకాలి
కన్నోళ్లు మురియాలి

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,సెల్:99664145

## స్కేటింగ్ క్రీడాకారిణి చైత్ర దీపికను సత్కరించి నగదు బహుమతి అందించిన "సుజనా ఫౌండేషన్"

### ఎన్డీఏ కార్యాలయంలో అందించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి భారతదేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన స్కేటింగ్ క్రీడాకారిణి పెద్దిరెడ్ల చైత్ర దీపిక ను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలోని సుజనా ఫౌండేషన్ సత్కరించి రూ 25 వేల నగదు బహుమతి అందించింది. చైత్ర దీపిక 2025 ఆగస్టు నెలలో,ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్ లో జరిగిన వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి, ఇన్ లైన్, పెయిర్ స్కేటింగ్, కపుల్ డాన్స్ లో మూడు బంగారు పథకాలు సాధించింది. ఇటీవల చైత్ర దీపిక తన తండ్రిని తీసుకొని ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసి తను సాధించిన పథకాలను గురించి తెలిపింది. చిన్నారి చైత్ర దీపికను ఎమ్మెల్యే సుజనా చౌదరి అభినందించి ఆశీస్సులు అందించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ "సుజనా ఫౌండేషన్" ద్వారా నగదు బహుమతి అందించారు. క్రీడాకారులు, వారు లక్ష్యాలను సాధించడానికి క్రీడల్లో ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. స్కేటింగ్ లో చైత్ర ఆసక్తిని చూసి ప్రోత్సహించామని పట్టుదలతో సాధన చేసి అంతర్జాతీయంగా స్కేటింగ్ క్రీడలో సత్తా చాటుతుందని దీపిక తండ్రి సతీష్ అన్నారు..నగదు బహుమతిని అందించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి ,సుజనా ఫౌండేషన్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## మొంథా తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం ,నిత్యవసరాల పంపిణీ

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మొంథా తుఫాను బాధితులకు ఆర్థిక సాయం అందించింది. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఒక్కొక్కరికి వేయి రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం,మొంథా రిలీఫ్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. 46 వ డివిజన్ కేఎల్ రావు నగర్ , రాకేష్ పబ్లిక్ స్కూల్ ,పునరావస కేంద్రంలో ఆశ్రయం పొందిన తుఫాను బాధితులకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, పశ్చిమ డిప్యూటీ తాసిల్దార్ రిబ్కా రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరివెన్నెల, సివిల్ సప్లై ఆర్ఐ శ్రీను కూటమి నేతలతో పాల్గొని మొంథా తుఫాను రిలీఫ్ కిట్లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా నిలబడిందని సహాయక చర్యలను వేగవంతం చేసిందన్నారుక్షేత్రస్థాయిలో బాధితులకు సకాలంలో సాయం అందేలా చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ



కార్యక్రమంలో కూటమి నేతలు అవ్వారు శ్రీనివాసరావు (బుల్లబ్బాయి) పోతినీడి లోకేష్, నాగోతి రామారావు,వీ ఆర్ ఓ లు ఝాన్సీ, శివాజీ, రేషన్ డిపో వంశీ ,సుజనా మిత్ర కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మవిశ్వాసంతో ఆంగ్లంపై పట్టు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంగ్లంలో మాట్లాడితే తప్పులు వస్తాయనే భయాన్ని వదులుకుని ఆత్మవిశ్వాసంతో సాధన చేస్తే ఆంగ్లభాషపై తేలికగా పట్టు సాధించవచ్చని ప్రముఖ ఆంగ్ల సాహితీవేత్త, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ప్రొఫెసర్ డాక్టర్ పి.విజయ్ బాబు అన్నారు. కె.బి.ఎన్. కాలేజీ ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'ఫియర్ టు ఫ్లుయన్సీ: ఎఫెక్టివ్ స్ట్రాటజీస్ ఫర్ బెటర్ స్పీకింగ్' అనే అంశంపై గౌరవ ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ్ బాబు మాట్లాడుతూ నిరంతర సాధన, మైండ్‌సెట్ లో మార్పు చేసుకోవటం, చురుకైన వినికిడి అలవాటు చేసుకోవటం ద్వారా ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులతో సరళమైన పదాలతో ఆంగ్లంలో మాట్లాడటం ప్రారంభించాలన్నారు. ఆంగ్ల దినపత్రికలు చదవటం, న్యూస్ వినటం ద్వారా ఆంగ్లంలో పదసంపద పెంచుకోవచ్చున్నారు. "నేను చేయగలను", "నేను ఇంగ్లీష్‌లో మాట్లాడగలను" వంటి పాజిటివ్ సెల్ఫ్‌టాక్ ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తప్పులను విమర్శించడం కాకుండా తప్పులు సరిదిద్దుకుంటూ చక్కటి భాష నేర్చుకునే అవకాశాన్ని గ్రహించాలన్నారు. దైనందిన జీవితంలో జరిగే వివిధ సన్నివేశాలు ఉదాహరణగా తీసుకుంటూ సందర్భోచితమైన వాక్యప్రయోగం ఎలా చేయాలో విజయ్ బాబు ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అంతర్జాతీయ భాష ఆంగ్లంలో పట్టు సాధించడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ అవకాశాలు అందుకోవటం తేలిక అవుతుందన్నారు. భాష నేర్చుకోవటం ద్వారా ఎటువంటి సమస్య అయినా ఎదుర్కొనగలిగే ఆత్మస్థైర్యం ఏర్పడుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్.వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్, ఆంగ్ల శాఖాధిపతి శాంతి, అధ్యాపకులు ఆర్.రాధ, కిశోర్ బాబు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

### నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్–2 కార్యాలయం, నందు సర్కిల్–2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 11 కేసులపై విచారణ జరిపి వారికి %=ం%.3,720/– రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ



విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ 2 ప్రభుదాస్ గారు, ఏ ఎం ఓ హెచ్ 2 డాక్టర్ బాబు శ్రీనివాస్ గారు శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు జమలయ్య , హేమంత్ ,బుజ్జిబాబు, జనమాల శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, సిరీస్ కంపెనీ, రామచంద్ర నగర్, మహానాడు రోడ్, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని పారిశుధ్య నిర్వహణ నిత్యం సక్రమంగా జరుగుతుండాలని, రహదారులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని. ఇంటి వద్దనే వ్యర్థాలను సేకరించి సేకరించిన వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు.విజయవాడ నగరాన్ని గుంతరహిత నగరంగా ఉంచాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎక్కడైనా గుంతలను పరిశీలించిన వెంటనే తగు చర్యలు తీసుకొని ఆ గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. తదుపరి కృష్ణలంక జాతీయ రహదారి వద్ద గల సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని, అధికారులు ఎప్పటికప్పుడు విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించిన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి





**విజయవాడ పశ్చిమ, అక్టోబరు 31:(వార్తా ప్రభ ప్రతినిధి)**విభిన్న మతాలు, ప్రాంతాలు, జాతుల వైవిధ్యం కలిగిన మనదేశాన్ని ఒకేతాటి మీదకు తీసుకువచ్చి, మొత్తం భారతజాతిని ఐక్యం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని హిందూ హై స్కూ్ల పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. పటేల్ 150వ జయంతి సందర్భంగా కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, పోలీసు శాఖ సంయుక్త నిర్వహణలో శుక్రవారం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన నారాయణరావు మాట్లాడుతూ దృఢనిశ్చయం, పట్టుసడలపి పోరాట పటిమ, దూరదృష్టి కలిగిన యోధుడిగా పట్లే ను అభివర్ణించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పట్లే ని యువతరం ఆదర్శంగా తీసుకుని, దేశకోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. టూటౌన్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.కొండలరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారి అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్న ఉక్కుమనిషి పటేల్ అని, జాతి ఐక్యత కోసం ఆయన చేసిన సేవల్ని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పాతబస్తీలోని ప్రధాన ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, డి.పవన్ కుమార్, పి.గౌతమీదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

### 22వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీకి రాష్ట్ర జట్లు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ లో నవంబర్ 1 నుండి 6 వరకు జరుగనున్న 22వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. పురుషుల విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ, భాను ప్రకాష్ (అనంతపురం), ఎస్.విహిత్ (కృష్ణాజిల్లా), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగ వెంకట కార్తీక్, పీ.వి.చిన్మాస్, ఎస్.ఈశ్వర హితేష్ (ఎన్టీఆర్ జిల్లా), కె.వంశీ(శ్రీకాకుళం), మహిళల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, పీ.జాహ్నవి (ఎన్టీఆర్ జిల్లా), పీ.లావణ్య, ఎమ్.భావన, ఎన్.అనూష, వి.కృష్ణా కీర్తన (కృష్ణాజిల్లా), ఎమ్.మోక్ష, ఎస్.గ్రీహిత (కడప)లు ఎంపికయ్యారుని వివరించారు

## జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి



**విజయవాడ పశ్చిమ, అక్టోబరు 31:(వార్తా ప్రభ ప్రతినిధి)**విభిన్న మతాలు, ప్రాంతాలు, జాతుల వైవిధ్యం కలిగిన మనదేశాన్ని ఒకేతాటి మీదకు తీసుకువచ్చి, మొత్తం భారతజాతిని ఐక్యం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని హిందూ హై స్కూ్ల పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. పటేల్ 150వ జయంతి సందర్భంగా కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, పోలీసు శాఖ సంయుక్త నిర్వహణలో శుక్రవారం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన నారాయణరావు మాట్లాడుతూ దృఢనిశ్చయం, పట్టుసడలపి పోరాట పటిమ, దూరదృష్టి కలిగిన యోధుడిగా పట్లే ను అభివర్ణించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పట్లే ని యువతరం ఆదర్శంగా తీసుకుని, దేశకోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. టూటౌన్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.కొండలరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారి అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్న ఉక్కుమనిషి పటేల్ అని, జాతి ఐక్యత కోసం ఆయన చేసిన సేవల్ని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పాతబస్తీలోని ప్రధాన ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, డి.పవన్ కుమార్, పి.గౌతమీదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

# వెస్ట్ ట్రాఫిక్ కానిస్టేబుల్ అత్యుత్సాహ పోకడ...

**ఏదైన నిందమోపితే పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ నుంచి వేరొక పోలీస్ స్టేషన్ కు తరలిస్తారు అంతే ... అందులో అధైర్య పడాల్సిన పని ఏముందంటూ రోడ్లపై బలాదూర్ ఉద్యోగ నిర్వహణ...**

**గుంటూరు అక్టోబర్ 31 ( వార్తాపత్రిక ప్రతినిధి ):**-తాయిలాలు పైశాచికత్వంతో కర్ర చేతపట్టి ఆటోలపై చొట్టలుపడేదాక ద్వాభాష పదజాలాన్ని ఉపయోగిస్తూ నాలిక మడతపెట్టి పళ్ళు పటపటా కొరుకుతూ ఇష్టానుసారంగా ఒకటే బాదుడు బాదుతూ ... ఎవ్వరికీ చెప్పుకుంటారో చెప్పుకోండంటూ రొమ్ము విసురు ప్రవర్తనలో వెస్ట్ ట్రాఫిక్ కానిస్టేబుల్. వివరాల్లోకెళితే జిల్లా కేంద్రమైన గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ విభాగంలోని యం.టి.బి ట్రాఫిక్ సిగ్నల్స్ కూడలిలో ట్రాఫిక్ ని ఏవిధంగా క్రమబద్దీకరించాలో చేతకాక ఓ నియంతలా విధులను కొనసాగిస్తున్న వెస్ట్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ట్రాఫిక్ అధికారుల సూచనలను, విన్నపాలను తుంగలో తొక్కి సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇష్టారాజ్యంగా విధులలో కొనసాగుతున్నాడంటే ట్రాఫిక్ వ్యవస్థపై సదరు కానిస్టేబుల్ కి ఏవిధంగా గౌరవం ఉందో విడమరచి చెప్పనక్కర్లేదు. యం.టి.బి ఎదురుగా గుంపులు గుంపులుగా ఆటో స్టాండ్ వంకతో నిత్యం మితి మీరి ఆటోలు నిలుపుదల చేస్తూ ట్రాఫిక్ కి నిరంతరం అంతరాయం కల్గిస్తున్నను ఏమి పట్టించుకుకోకుండా పొద్దుగోమాటాలికి తాయిలాలు వంకతో వ్యవస్థని రోడ్డుపాల్చేస్తున్నారని అటుగా ప్రయాణం చేస్తున్న మహిళా ప్రయాణికులు వెస్ట్ ట్రాఫిక్ పోలీసుల పనితీరుపై కారాలు మిరియాలు నూరుతున్నారు. విధి నిర్వహణలో విధులయందు ఆకతాయి చేష్టలకు తావులేకుండా అధికారులు జోక్యం చేసుకొని ప్రజాసేవలో మూర?త్వంగా శుక్రవారం నాడు యం.టి.బి సిగ్నల్స్ వద్ద విధులను నిర్వహిస్తున్న ఆ ట్రాఫిక్ కానిస్టేబుల్ కి సమాజ సేవలో ఏవిధంగా నడుచుకోవాలన్న క్రమశిక్షణాయుత నడవడికపై సరళమైన రీతిలో హితబోధ చేసి పోలీస్ ఉద్యోగంలో భాగంగా నిర్వహించే విధులు యందు అహంభావాన్ని విడనాడి అవకాశం ఉన్న మేరకు ప్రజలకు సహకరించేటట్లు

## 44వ డివిజన్లో 5లక్షలతో సైడ్ డ్రైన్లు,సర్వీస్ రోడ్డు నిర్మాణం

**44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 44వ డివిజన్లో కొండబడి నుండి నారిండి వారి వీధి వరకు ఐదు లక్షల రూపాయలు వ్యయంతో సైడ్ డ్రైన్లు, సర్వీస్ రోడ్డును నిర్మాణం చేయనున్నట్లు 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. శుక్రవారం సైడ్ డ్రైన్లు ,సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ఆమె లాంఛనంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరిల నాయకత్వంలో డివిజన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు రత్నకుమారి వివరించారు. అలాగే మొంథా తుఫాను కారణంగా ప్రజలు కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కూడా తాము అనుక్షణం పర్యవేక్షించినట్లు రత్నకుమారి వివరించారు. 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ 44వ డివిజన్ లోని కొండ ప్రాంతంలో , డివిజన్లో అవసరమైన చోట్ల అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. తుఫాను సందర్భంగా కొండ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం జరిగిందని వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి నాయకత్వంలో విజయవాడ నగర అభివృద్ధి చక్కగా జరుగుతోందన్నారు. అలాగే 44వ డివిజన్ సైతం అభివృద్ధిలో ముందుకెళుతోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఏఈ జనార్ధన్, ఇమ్యూనిటీ సెక్రటరీలు అంబేద్కర్, నాగమల్లేశ్వరరావు, కాంట్రాక్టర్ నరసింహారావు, కూటమి నాయకులు అత్తులూరి పెద్దబాబు, వేముల నాగరాజు, దుక్కా దుర్గారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం తరిగొప్పలకుచెందిన బోకినాల సురేష్ కుమార్తె గీతిక మచిలీపట్నం పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండవ సంవత్సరం ఎం బి బి ఎస్ చదువుతున్న విద్యార్థినికి మానవత హనుమాన్ జంక్షన్ వారు ట్యూషన్ ఫీజు నిమిత్తం 15,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి జన్యావుల సత్యనారాయణ, మానవత అధ్యక్షులు బాణాల నరసింహారావు, కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, డైరెక్టర్లు కొట్నాని రామచంద్రరావు, చెక్కా సుబ్బారావు, కూరెళ్ళ సుబ్బాచారి, వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మరీదు వెంకటస్వామి, మల్లికార్జునరావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస భాదిత కుటుంబాలకు అర్థిక సాయం అందజేత



**మైలవరం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :మొంథా తుపాన్ కారణంగా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాలలో నివసిస్తున్న వరద భాదిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందిస్తున్న సహాయ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మైలవరం టౌన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. తుఫాను భాదితుల సంక్షేమార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ సహాయ కార్యక్రమాలలో భాగంగా పునరావాస కేంద్రాలలో నివసిస్తున్న భాదిత కుటుంబాలకు రూ.1000 ల నుంచి రూ.3000 వరకు ఆర్థిక సహాయం నేరుగా వారి కుటుంబ ప్రధానుల బ్యాంకు ఖాతాలలో జమ అయ్యింది.అయితే పునరావాస కేంద్రాలలో ఉంటున్న బాధిత కుటుంబ సభ్యులు తమ బ్యాంక్ ఖాతా ల నుంచి డ్రాచేసిన సొమ్ము ను కవర్లో పెట్టి పట్టణ నాయకులు, అధికారులు తిరిగి బాధితకుటుంబ సభ్యులకే అందజేశారు.అలాగే పునరావాస కేంద్రాలలో ఉంటున్న మరి కొంతమంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన అత్యవసర సరుకులను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం మండల తహశీల్దార్ అబ్దుల్ దరియా, మైలవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు యువత పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు



**మచిలీపట్నం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అఖండ భారతంలో వల్లభాయ్ పటేల్ ది ఒక ప్రత్యేక స్థానం అని, భారతదేశంలోని సంస్థానాలను అన్నిటిని ఒక ఒక తాటి పైకి తీసుకొచ్చి ఏకభారతావనిగా నిలపడంలో దాదాపు కృతకృత్యులయ్యారని అందుకే ఆయన జయంతిని ఐక్యతా దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఈరోజు నుండి మొదలైన ఐక్యతా ర్యాలీలకు అనుసంధానంగా వచ్చే వారంలో కృష్ణాజిల్లా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మచిలీపట్నం కోనేరు సెంటర్ నుండి మూడు స్తంభాల సెంటర్ వరకు యూనిటీ మార్చ్ పేరుతో ఐక్యతా ర్యాలీ ఉంటుందని దానికి వర్సిటీ క్యాంపస్ నుండి అలాగే వర్సిటీ అనుబంధ కళాశాలల నుండి విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొంటారని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ కుమారి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా ఎదిగిన వైనాన్ని విద్యార్థులకు చెప్తూ అలాంటి వారి అడుగుజాడల్లో ధైర్యంగా ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పి. గోపి, కె. కవిత, ఆర్. దుర్గాప్రసాద్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా వంపు గడవల చౌదరి.



**మచిలీపట్నం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గావంపు గడవల చౌదరి శుక్రవారం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఇమడబత్తుల దిలీప్ సమక్షంలో పదవీ ప్రమాణ బాధ్యతలు స్వీకరించారు. అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యదర్శి రాజ్ కుమార్ చౌదరి చే పదవీ ప్రమాణం చేయించారు. అనంతరం చౌదరిని పాలకవర్గ సభ్యులు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జులు గంపలభవాని, మహమ్మద్ భాషి,కొండ మేస్త్రి,ఉడుములబుజ్జి, పినిశెట్టి వేణు, మణిబాబు, మోకా రవి,యేసు,త్రిపురారి తరుణ్,లంకె శ్రీనివాస్, వడ్డీ చిరంజీవి,శాయన శివయ్య,రాంజ్యోతి,కోటి,కె ప్రసాద్,వీరబాబు, సాయికృష్ణ,గంపలకృష్ణ, పవన్,కొక్కు లక్ష్మణ్, పృధ్వి,రమేశ్,వన్నెం రెడ్డిశ్రీనివాస్,మురళి,రాజేష్ ,ఎరువ శ్రీనివాస్,అర్బన్ బ్యాంకు పాలక వర్గ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఆర్.ఎస్.ఐ.ఎం.వి.వి.రమణ కి ఆత్మీయ వీడ్కోలు

**● సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ● ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం. ● పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు....● అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి అక్టోబర్ 31తేదిన పదవీ విరమణ చేసిన ఆర్.ఎస్.ఐ. ఎం.వి.వి.రమణ కి పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత, ఇతర పోలీస్ అధికారులతో కలిసి వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సంధర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న ఆర్.ఎస్.ఐ. ఎం.వి.వి.రమణ కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు. ఈ నేపధ్యంలో వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు. అనంతరం వారిని అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరితతోపాటు, డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, ఎ.ఆర్.ఏ.డి.సి.పి. కె.కోటేశ్వర రావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**తుఫాను సహాయక చర్యల్లో కూటమి నాయకుల పాత్ర బేష్ నియోజకవర్గస్థాయి సమావేశంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**





**రామచంద్రపురం, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఐక్యతతో సిద్ధం కావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రామచంద్రపురం నియోజవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు పార్టీ శ్రేణులు అంతా సహాయక చర్యలో పాల్గొని సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇదే ఐక్యతతో.. నూతన ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కష్టపడి పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను త్రిప్పి కొట్టాలని అన్నారు. కార్య సాధకుడు, అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొంథా తుఫాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకున్నామని అన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమం గ్రామస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీను బాబు, చావ్వాకుల నారాయణ మూర్తి, మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, డిసీలు కృష్ణ చైతన్య, విజయ గోపాలరాజు, నిడదవోలు సుబ్రహ్మణ్యం, పేపకాయల బాబ్జి, పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## చెనికల వారి నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి అక్టోబర్ 31 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాల పల్లె వాస్తవ్యులు చెనికల వెంకటేశ్వరరావు శ్రీమతి చెంచులక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి, బాలే బోయిన మాలకొండ రాయుడు శ్రీమతి తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల నిశ్చితార్థం వేడుకలు విజయవాడలోని సుందర కమల నిలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రవీణ్ కుమార్, శ్రావణి లకు అభినందనలు తెలిపారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (కరణం) చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య) చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, కిరణ్, బొడ్డు సుధాకర్, రవి, చెనికల రామయ్య, మానం రత్తయ్య, చెనికల వారి కుటుంబ సభ్యులు, బాలే బోయిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యత కోసం పామూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సీఐ భీమా నాయక్






**పామూరు అక్టోబర్ 31 వార్తా ప్రభ ప్రతినిధి** స్వాతంత్ర్య సమరయోధుడు దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ను పామూరు పట్టణంలో సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో సామాజిక ఐక్యత, శాంతి సౌభ్రాతృత్వాల కోసం పామూరు పట్టణంలో పోలీసులు శుక్రవారం "ఐక్యత కోసం పరిగెత్తండి" అనే శీర్షికతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భీమా నాయక్ నేతృత్వం వహించారు.పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి ప్రజల్లో ఐక్యత, జాతి సౌహార్దంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే అందరూ కలసి ముందుకు సాగాలని, చిన్నతనాలు, భిన్నతలను పక్కనబెట్టి ఐక్యతతో జీవించాలని అన్నారు. యువతలో దేశభక్తి, సేవాస్పృహ పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. శాంతి ప్రతిజ్ఞ చేయించారు ఈ ర్యాలీలో ఎస్సై కిషోర్ బాబు, ఏ ఎస్ ఐ జీలాని బాష, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మోంథా" తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన.



**మచిలీపట్నం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నార్త్ మండలం లో పోతేపల్లి అరిసేపల్లి చిట్టి పాలెం గ్రామాలలో "మోంథా" తుఫాన్ ప్రభావంతో పంటలు తీవ్ర నష్టం చవిచూసిన పొలాలను సందర్శించి రైతాంగాన్ని పరామర్శించిన మచిలీపట్నం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) .. మండల అధ్యక్షులు మట్టా నాంచారయ్య రైతు అధ్యక్షులు గడిదేసి రాజు కృష్ణాజిల్లా వైయస్సార్సీపి జనరల్ సెక్రెటరీగణేషణ రమేష్ పోతేపల్లి ఇంచార్జ్ పిప్పళ్ళ నాగబాబు అరిసేపల్లి ఇంచార్జ్ అజయ్ సాక్షి సత్యనారాయణ రామకృష్ణ పరింకాయల అశోక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ తుఫాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాల్సిన అవసరం ఉందని, రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు.

## కెయూ రెక్టర్ కు ఎఫ్ డబ్ల్యూ ఏ అవార్డ్



**మచిలీపట్నం అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రతిష్టాత్మక ఎఫ్ డబ్ల్యూ ఏ (ఫెడరేషన్ ఫర్ వరల్డ్ అకడమిక్స్) అవార్డును అందుకున్నారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ జనపథ్ లీ మెరిడియన్ లో జరిగిన టెక్నాలజీ %d% టీచింగ్ – లెర్నింగ్ లో ఛాలెంజెస్, ఆపర్చునిటీస్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డ్ ను ప్రధానం చేశారు. దేశం లోని ఏభై మంది ఉపకులపతులు, డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్ పాల్గొన్న కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, పద్మవిభూషణ్ డా. మురళి మనోహర్ జోషి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగం లో విశేష సేవలు అందించిన వారికి ఈ అవార్డ్ అందచేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఏ అధ్యక్షులు రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ మహెూన్నతుడు

## ఘనంగా సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీ






**విజయవాడ(పి.ఐ.బి.), అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ మహెూన్నతుడని విజయవాడ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో శుక్రవారం "సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీలో మెంబర్ ఆఫ్ పార్లమెంట్ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ విజయవాడ వరకు పెద్ద ఎత్తున సాగింది. మెంబర్ ఆఫ్ పార్లమెంట్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం (గ్రౌండ్స్) లో జరిగిన సమావేశంలో అతిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మెంబర్ ఆఫ్ పార్లమెంట్ కేసీనేని నాని మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్ ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత రాజ్యాంగంలో విలీనం చేయించడంలో ఆయన అద్భుత కృషి మరువలేనిది అన్నారు. ధైర్యం, తెలివితేటలు, చర్చా పటిమతో ఈ మహత్తర కార్యక్రమాన్ని పూర్తి చేశారని కొనియాడారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ సంక్షేమ అధికారి యు శ్రీనివాసరావు జిల్లా యువ సంక్షేమ శాఖ మేనేజర్ డి సుబ్బారావు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏ శ్రీరామ్ వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ పిఓ లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యువత పాల్గొన్నారు.

# వీరవల్లి వరద బాధితులకు ప్రభుత్వ సాయం అందజేత..



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 31(వార్తాప్రభ)** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం జడ్పీ హైస్కూల్ పునరవాస కేంద్రం నుంచి తిరిగి ఇళ్లకు వెళ్ళే తుఫాను బాధితులు సుమారు 17 కుటుంబాలకు ప్రభుత్వం తరుపున సాయం అందించారు. ప్రతి కుటుంబానికి 3 వేలు ఆర్థికసాయం 25 కేజీల బియ్యం (మత్స్యకార / చేనేత కుటుంబాలకు మాత్రం 50 కేజీలు) లి లీటర్ నూనె లి కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు కిలో పంచదార పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్న సీఎం చంద్రబాబు నారా లోకేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ యంత్రాగాన్ని ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తూ తుఫాన్ కారణంగా ఏటువంటి భారీ నష్టం జరగకుండా సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. వీరవల్లి జడ్పీ హైస్కూల్ వరద బాధితులకు పునరవాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి వదిలేయకుండా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు తోడుగా దాతలు స్వచ్ఛంధంగా ముందుకు చక్కటి రుచికరమైన అహారం అందించడం సామాన్యమైన విషయం కాదు అన్నారు. వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నట్లు ముఖ్య అతిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు తహసిల్దార్ మురళీకృష్ణ మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, గుండపనేని ఉమావరప్రసాద్ , సర్పంచ్ పిల్లా అనిత , ఆళ్ల గోపాలకృష్ణ ,ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, మొవ్వ వేణుగోపాలరావు,ఎంపిటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, సొసైటి బ్యాంకు ఛైర్మన్ కలపాల నాని , మండాది రవీంద్ర , వీఆర్వో సునీల్ కుమార్, పంచాయతీ ఈవో హరికృష్ణ వీఆర్ ఏ కోటేశ్వరరావు , రేషన్ డిపో డిలర్ బాలాజీ రామకృష్ణ , వేణు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# ఘనంగా ఏఐటీయూసీ 106వ దినోత్సవ వేడుకలు



**కాకినాడ, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాకినాడ జీజీహెచ్ లో ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ అధ్యక్షులు కట్టిమేను మోహన్రావు అధ్యక్షతన జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగాఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుడ్డిగ స్వామి బాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి టి అన్నవరం హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో 17మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు ప్రభుత్వాలు మొండిగా ముందుకు వెళ్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక లక్ష్యంగా పెట్టుకున్న ప్రైవేటీకరణ చేయడం ద్వారా కార్పొరేట్ సెక్టార్ కి ధారాధత్వం చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని, మొత్తం ప్రభుత్వ ఆస్తుల్ని, అడ్మినిస్ట్రేషన్ ఇంకేమీ మిగిల్చకుండాపూర్తిగా ప్రైవేటీకరణకి పూనుకుంటుందని ఆయన అన్నారు. 17 మెడికల్ కాలేజీలు అందులో ఐదు ఆరు నిర్వహణ నడుస్తున్నటువంటి మెడికల్ కాలేజీ గవర్నమెంట్ కాలేజీ పేరుతో పీపీపీ ముద్దుపేరుతో వాటిని ప్రైవేట్ వారికి అమ్మడానికి పూనుకున్నటువంటి ఈ పరిస్థితుల్లో మన పోరాటాలు మరింత ముందుకు వెళ్లాలన్నారు. మెడికల్ రంగంలో ఉద్యోగులకు సంబంధించినటువంటి సమస్యలకు, ప్రైవేటీకరనకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ అన్నారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల అన్ని దేశవ్యాప్తంగా వాడవాడలా రెపరెపలాడుతూ జెండాలు ఎగరవేస్తున్నారని, కార్మికులు, కర్షకులు వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కార్మిక సంఘం ఏఐటీయూసీ అని,కనీస వేతనాల అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒట్టిప్రోలు. ప్రసన్నకుమార్, జే డేవిడ్ రాజ్, రాజాబాబు, ఏ. పద్మావతి, ఎస్. రాజబాబు, వి. సత్యనారాయణ, ఎస్కే ఆలీషా, కే.పండు బి.జోగారావు, కె.లక్ష్మీనారాయణ, చక్రధర్ యాదవ్, జిలాని, భాష, సుకుమార్, ఎస్వీవీ సత్యనారాయణ, అశ్రిత ,మంగతాయారు, అనురాధ, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య అన్ని కేటగిరి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల మెరుపు దాడులు - 500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**నూజివీడు, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏలూరు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చే లక్ష్యంలో భాగంగా, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు పోలీసులు నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులను ముమ్మరం చేశారు.ఈ దాడుల్లో భాగంగా, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ కి అందిన సమాచారం మేరకు చాట్రాయి మండలంలోని పోతనపల్లి, పోలవరం గ్రామాలలో దాడులు నిర్వహించారు.డ్రోన్ కెమెరా పోలీసులు ఈ దాడుల కోసం డ్రోన్ కెమెరాను వినియోగించి, మారుమూల ప్రాంతాల్లో రహస్యంగా నిర్వహిస్తున్న నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారు.దాడులలో సుమారు 500 లీటర్ల బెల్లం ఊటను (నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థం) సామానులు స్వాధీనం చేసుకుని, తక్షణమే ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ నాటు సారా తయారీదారులకు మరియు సేవించేవారికి గట్టి హెచ్చరిక జారీ చేశారు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుందన్నారు. నాటు సారా తయారీని పూర్తిగా నిర్మూలించే వరకు మా దాడులు కొనసాగుతాయి." ప్రజలు ఎవరూ కూడా నాటు సారాను సేవించరాదనీ, ఇది సేవించిన యెడల మీ ప్రాణాలకు ప్రమాదం ఏర్పడి, ప్రాణాపాయ స్థితికి దారితీస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గ్రహించి, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.నాటు సారా తయారీ లేదా విక్రయాలకు సంబంధించి ఏ చిన్న సమాచారం ఉన్నా, డయల్ 112 ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పేద యాదవ విద్యార్థులకు అండగా నిలిచిన యాదవ సంఘం.



**ఏలూరు, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద యాదవ విద్యార్థులకు ఆర్థికంగా చేయూత ను అందించి,వారి చదువులకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా ఆదుకోవడానికి ఏలూరు జిల్లా యాదవ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది. అదే తరహాలో తాజాగాదెందులూరు నియోజకవర్గం కొక్కిరపాడుకు చెందిన దిమ్మిటి రోషిణి తల్లిదండ్రులను కోల్పోయి చదువు కొనసాగించడం కష్టంగా మారిన పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఈ విషయం ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకుల దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, తలో చేయి వేసి ఆ పేద విద్యార్థిని రోషిణికి సాయం అందించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఏలూరు చైతన్య కళాశాలలో చదువుతున్న రోషిణి ఫీజు చెల్లించలేక పోవడంతో కళాశాల యాజమాన్యం ఆమెను ఇంటికి పంపించేసే పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు అందరూ చర్చలు జరిపారు. తమకు తోచిన సాయం అందించాలని నిర్ణయించారు. అంతేకాక ఏలూరు ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ( బిఎస్సీ) మొదటి సంవత్సరం చదువుతున్న మాగంటి గాయత్రి కూడా పేదరికం కారణంగా చదువు కొనసాగించడం కష్టంగా మారిన విషయాన్ని కూడా తెలుసుకున్న యాదవ సంఘం నాయకులు ఆమెకు కూడా ఆర్థిక సాయం అందించారు. ఈ పేద యాదవ విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి యాదవ సంఘం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఏలూరు పడమర వీధి వాస్తవ్యులుగోళ్ల దుర్గా ప్రసాద్ రూ.10,000/-, బెంగుళూరు నివాసి కందుల సాంబశివరావు రూ.5000/-, ఏలూరు విజేత చిట్స్ సంస్థ అధినేత ఎన్.గంగాధర్ రూ.5000/-, దెందులూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు తలకొండ జమలయ్య రూ.5000/-,ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు కొలుసు కృపానందం రూ.3,100/-,కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి)రూ.1,000/-, శ్రీమతి రామనోళ్ల బేబీ సరోజినీ(కిలారపు బుజ్జి అక్కయ్య గారు)రూ.1000/-,చిదరబోయిన శ్రీనివాసరావు రూ.1000/-, ఉక్కుసూరి గోపాలకృష్ణ రూ.1000/-, గొర్ల రామారావు రూ.1000/-, ఆకుల గంగాధర్ రూ.1000/-, చిట్టి బోయిన సాయిబాబు రూ.1000/-,బొట్టా అజయ్ రూ.1000/-,కొట్టు నాగభూషణం రూ.1000/-,పెద్దిబోయిన హరినాథ్ రూ.1000/-,కాట్రు బాలు రూ.1000/-, మాగంటి శివ రూ.1000/-, పదిలం శ్రీనివాసరావు రూ.1000/-, చేకూరి భగవాన్ రూ.1000/-,భట్రాజు జగన్మోహన్ రావు (గుడివాడ)రూ.1000/-,ఎన్.కృష్ణప్రసాద్ (రిటైర్డ్ ఎక్సైజ్ సి.ఐ)రూ.1000/- అందజేయడంతో రోషణికి కళాశాల ఫీజు, పరీక్ష ఫీజు, కళాశాల బస్సు ఫీజు మొత్తం రూ.36,600/-చెల్లించడం జరిగింది. అదే విధంగా డిగ్రీ విద్యార్థిని మాగంటి గాయత్రి కి కూడా రూ.7000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఆ బాలికల ఇద్దరికీ వారి బంధువుల సమక్షంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ఏలూరు యాదవ సంఘం నాయకులు చిదరబోయిన శ్రీనివాసరావు, ఉక్కుసూరి గోపాలకృష్ణ,కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి), అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొర్ల రామారావు,కాట్రు బాలు, బొట్టా అజయ్,ఆకుల గంగాధర్,కొలుసు కృపానందం, కొట్టు నాగభూషణం,మాగంటి శివ, ఏలూరు నగర యాదవ సంఘం అధ్యక్షుడు మెరుగుమాల శ్రీనివాసరావు,దెందులూరు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు తలకొండ జమలయ్య, దెందులూరు నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు యిప్పిలి వెంకటేశ్వరరావు, చేకూరి భగవాన్,నాగనబోయిన ఉయ్యూరు, నున్న లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లపనేని జన్మదినోత్సవ వేడుకలు



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 31( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపనేని వెంకటేశ్వరరావు ( కొండ) జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సత్రం సెంటర్ లోని మహమ్మద్ అజాద్ షాపు నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ మరియు సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, మాదినేని వెంకట్రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునిబోయిన కృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రమేష్, బీసీ నాయకులు కంభం చిరంజీవి, బాడిశ చిన్న మేరయ్య, పెనుగొండ గోపాలరావు, చల్లా గోపాలరావు, దొడ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కు 10 వేల 116/ రూపాయలు విరాళం....



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 31( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం వాస్తవ్యులు తంగేళ్ల శ్రీనివాసరాజు, పూర్ణ కుమారి దంపతులు వారి కుమారుడు గోపాలకృష్ణ రాజు పేరు పై శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళముగా ఆలయ సూపర్నెంట్స్ లక్ష్మణ్ కి అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు....

# 500 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్



**తిరువూరు అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు తొలి హెూంమంత్రి ఒక్క మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏసిపి ఆధ్వర్యంలో వాహిని కాలేజ్ విద్యార్థులతో కలిసి మధిర రోడ్డు వరకు ర్యాలీ వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు అనంతరం ఏసిపి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ర్యాలీ ఉద్దేశం భారతీయులందరూ యూనిటీగా ఉండాలి కులము మతము ప్రాంతము తేడా లేకుండా ఐక్యతగా జీవించాలని తెలిపారు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జన్మదిన సందర్భంగా ఆయన గుర్తు చేసుకుంటూ భారతదేశ మొత్తం ఆయన జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఒకే దేశం ఒకే పాలన ఉండాలని దేశంలో 500 సంస్థానాలు ఉండగా ఆయన కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సంస్థానాలను ఏకం చేసి అఖండ భారత వనిగా ఏర్పాటుచేసి మనమందరం భారతీయులుగా కలిసి ఉండటానికి కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని స్మరించుకోవటం మన అదృష్టంగా భావించాలని తెలిపారు

# చింతల సీతారామయ్య సౌజన్య ముతో 500 మంది నిర్వాసితులకు భోజనాలు ఏర్పాట్లు



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 31( వార్త ప్రభ)** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పెనుగంచిప్రోలు గ్రామంలోని మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా పునరావాస కేంద్రాలలో ఉన్నటువంటి వరద బాధితులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో సీతారామయ్య సౌజన్యంతో 500 మంది నిర్వాసితులకు గురువారం రాత్రి భోజన సదుపాయం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య మరియు సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, తహసీల్దార్ సా శాంతి లక్ష్మి, బీసీ నాయకులు, మాజీ జెడ్ పిటిసి గజ్జి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నాయకులు జిల్లేపల్లి సుధీర్, ముళ్లపాటి రాము, పొట్ట పింజర రాము, మదినేని వెంకటరావు, నల్లపునేని కొండ, గజ్జి శివ, కంభం చిరంజీవి, పెనుగొండ గోపాలరావు, బాడీశ చిన్న మీరయ్య తదితరులు పాల్గొన్నారు...



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ పరిధిలో మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పత్తి పంటలను సిపిఐ విభాగం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు,ఆ సంఘం జిల్లా నాయకులు బుడ్డి రమేష్, రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**-వార్తా ప్రభ ప్రతినిధి, జి.కొండూరు**



హైదరాబాద్, అజీజ్ నగర్ లోని ద వెన్యూ కన్వెన్షన్ లో గురువారం జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్. **వార్తా ప్రభ , హైదరాబాద్**

# మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం తరిగొప్పులకుచెందిన బోకినాల సురేష్ కుమార్తె గీతిక మచిలీపట్నం పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండవ సంవత్సరం ఎం బి బి ఎస్ చదువుతున్న విద్యార్థినికి మానవత హనుమాన్ జంక్షన్ వారు ట్యూషన్ ఫీజు నిమిత్తం 15,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి జన్యావుల సత్యనారాయణ, మానవత అధ్యక్షులు బాణాల నరసింహారావు, కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, డైరెక్టర్లు కొట్నాని రామచంద్రరావు, చెక్కా సుబ్బారావు, కూరెళ్ళ సుబ్బాచారి, వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మరీదు వెంకటస్వామి, మల్లికార్జునరావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పర్యవేక్షణలో మున్నేరు కాజ్ పై పారిశుధ్య పనులు



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 31( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి పర్యవేక్షణ పంచాయతీ కార్యదర్శి గొర్రె పాటి శ్యాంకుమార్, ఎస్ ఐ అర్జున్ ల ఆధ్వర్యంలో మున్నేరు కాజ్ వే పైన వరదల వలన పేరుకు పోయిన బురద మట్టి, కాజ్ వే కి అడ్డు పడిన చెట్టు కొమ్మ లను తొలగించడం జరిగింది. మున్నేరు అవతలి ఒడ్డు నుండి ఇవతలి ఒడ్డు వరకు ఉన్న వ్యర్థాలు వాటర్ ట్యాంకర్ల ద్వారా శుభ్రంగా దగ్గర ఉండి కడిగించడం జరిగింది. గ్రామ పంచాయతీ ద్వారా వరద తగ్గిన వేంటనే పారిశుధ్య చర్యలు చేపట్టిన సర్పంచ్ పద్మకుమారి ని ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామంలో కూడా అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామం అంతటా బ్లీచింగ్ చల్లడం, వీదులు శుభ్రం గా ఊడిపించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మున్నేరు వరద తగ్గడం తో గత నాలుగు రోజులుగా వర్షం, వరద ల వలన ఆందోళన కు గురైన ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు.ఇప్పుడిప్పుడే నీటి ముంపు గు గురైన వారు ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు.....



## అభివృద్ధి పథంలో శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి దేవస్థానం

### -అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్ ఎల్ ఎ కాగిత




**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి మొగల్తూరు రాజులచేత నిర్మాణం గావించిన శ్రీ గంగా పార్వతి అగస్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. 23 మందితో నూతన పాలకవర్గం ఏర్పాటుతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకుంది. కమిటీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి గర్భాలయం ద్వారమునకు వెండి తాపడం ఆభరణములు భద్రపరుచుకునేందుకు స్ట్రాంగ్ రూమ్ కార్యాలయం గది వాటర్ ట్యాంక్ ఏర్పాటు లాంటి అభివృద్ధి పనులను శుక్రవారం నాడు శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించడం జరిగింది.స్ట్రాంగ్ రూమ్ నిర్మాణం మొత్తం ఖర్చును లక్ష్మీపురపు అజయ్ బాబు భరించారు.ఇప్పటివరకు ఆలయ ప్రధానఆచార్యులకు భారమై ఆయన వద్దవున్న స్వామివారి ఆభరణాలను ఇకపై స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచనున్నారు. అలాగే విద్యుత్ అవసరాలకు ఉపయోగ పడే సోలార్ సిస్టమ్ ను విద్యుత్ సంస్థ కాంట్రాక్టర్ అర్జా సత్యనారాయణ అవసరానికి మించి ఏర్పాటు చేసారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు బళ్ల ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇకపై కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం నుంచి కూడా దాతలు అడగకుండానే స్వచ్ఛందంగా సహకరించారని అన్నారు. అయితే కొంతమంది అనవసర విమర్శలు కూడా చేశారని ఆవేదన చెందారు. నిర్మాణ పనుల కు సంబంధించి ప్రారంభోత్సవ కరపత్రాలు వేసిన తర్వాత కూడా విరాళాలు రావడం విశేషం అన్నారు. ఖర్చులకు సంబంధించిన వివరాలు పి డి ఎఫ్ ద్వారా దాతలకు అందజేస్తామని వేణు చెప్పారు. ఈ సందర్భంగా ఆహుతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నగేష్ బంటుమిల్లి ఏ ఎమ్ సి చైర్మన్ ఒడుగు తులసీ రావు కూటమి నాయకులు మట్టా శివపావని కట్టా హేమసుందర మూర్తి గుప్తా చందన నారాయరావు యక్కల శ్యామలయ్య యర్రా రాజా కారుపర్తి శ్రీనివాస్ యర్రపోతు నాగేశ్వరావు మామిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలి..

### -పాత్రికేయ సమావేశంలో ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్ లో భాగంగా అమలాపురంలో నవంబర్ 12 వ తారీఖున ఉదయం తొమ్మిది గంటలకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఐఖ్యతతో దేశ, రాష్ట్ర అభివృద్ధికి సూచికలాంటి దన్నారు. ఈ కార్యక్రమం అమలాపురం పట్టణంలోని ఎస్కేబీఆర్ కాలేజీ నుండి గడియార స్తంభం వరకూ కొనసాగుతాదని చెప్పారు. రన్ ఫర్ యూనిటీ పోస్టర్ విడుదల చేసిన అనంతరం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐఖ్యతను చాటించాలని ఎంపీ హరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, నల్లా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** క్రిష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్, వీరవల్లి ఆవంణలో ఘనంగా ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి మరియు రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు. భారతదేశ తొలి హోం మంత్రి, మాజీ ఉపప్రధాని, ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి మరియు రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా, కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్, వీరవల్లి ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ అధికారులు, సిబ్బంది, మరియు ఫ్యాక్టరీ సందర్శనకు వచ్చిన విద్యార్థులతో కలిసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ చలసాని ఆంజనేయులు దేశ సమైక్యతకు, జాతీయ ఏకత్వానికి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ శాశ్వత మార్గదర్శి, పాడి పరిశ్రమలో సహకార ఉద్యమానికి నాంది పలికిన మహానుభావుడు ఆయన అని పేర్కొన్నారు. సహకారం తోనే సంవృద్ధి ఎ ఈ సూత్రాన్ని పటిష్టంగా నమ్మిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కృష్ణా మిల్క్ యూనియన్ ఆచరణలో పెడుతోంది అని ఆయన అన్నారు. పాడి రైతు కుటుంబాల సర్వతోముఖాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేయడం ద్వారా కృష్ణా మిల్క్ యూనియన్ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ కి తగిన ఘన నివాళి అర్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కొల్లి ఈశ్వర బాబు గారు, సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెడనలో కెనరా బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభం



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా విశ్వసనీయమైన బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు తన 113 ఏళ్ల ఘన చరిత్రలో మరో అడుగు ముందుకు వేసింది. పెడన పట్టణంలోని మెయిన్ రోడ్డులో శివయ్య మార్ట్ ప్రాంగణంలో కెనరా బ్యాంకు నూతన బ్రాంచ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీడీవో ఎ. అరుణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన జ్యోతిప్రజ్వలన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో కెనరా బ్యాంకు విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ సి.జె. విజయలక్ష్మీ రీజనల్ హెడ్ ఎ. రత్నాకరరావు పెడన బ్రాంచ్ మేనేజర్ పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ కెనరా బ్యాంకుకు ఇప్పటికే దేశవ్యాప్తంగా 9,948 బ్రాంచ్‌లు ఉన్నాయి. పెడనలో ప్రారంభించిన ఈ బ్రాంచ్ 9,949వది. త్వరలోనే పదివేల బ్రాంచ్‌ల మైలురాయిని చేరుకోనున్నాం అని తెలిపారు. అర్హులైన కస్టమర్లకు అన్ని రకాల రుణాలు డిజిటల్ బ్యాంకింగ్ ఇతర ఆధునిక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు బ్యాంకు సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు.

## మొంథాబితుఫాన్ వల్ల చేనేత పరిశ్రమకు తీవ్ర నష్టం : ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** చేనేత పరిశ్రమ నష్టం పై సచివాలయ సిబ్బందితో తోటమూలలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం సమీక్షించారు. చేనేత కార్మికుడు మగ్గం సామాగ్రి చేకూర్చుకొని మగ్గాన్ని సరిచేసుకునే సరికి కొన్ని 15రోజుల సమయం పడుతుంది కూటమిబిప్రభుత్వం తుఫాను వల్ల నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించి ఆ చేనేత కుటుంబాలకు నష్ట పరిహారం అందిస్తూ ప్రభుత్వం అండగా ఉంటుంది. నిష్పక్షపాతంగా రెమ్యునరేషన్ చెయ్యాలని ఆదేశించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సమీక్షలో టీడీపీ నాయకులు యక్కల శ్యామలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాము నిరంతర పర్యవేక్షణ.. అధికారుల ముందస్తు చర్యలతో

# గుడివాడలో మెరుగైన పరిస్థితులు : కూటమి నేతలు

● గుడివాడ డివిజన్ పరిధిలో 1996 మందికి నిత్యవసర సరుకులు కిట్లు పంపిణి.. ఒకటో తేదీ కల్లా బాధితుల ఖాతాలో నష్టపరిహారం నగదు.. అధికారులు.. కూటమి నేతలకు ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబాలు..





**గుడివాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** మొంథా తుఫాను బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకుల కిట్లను ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కూటమి నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, మరియు కూటమి నాయకులకు బాధిత కుటుంబాల సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్డిఓ బాలసుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ మొంథా తుఫాను వేల గుడివాడ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో 35 పునరావాస కేంద్రాల్లోని 1996 మంది బాధితులకు 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, లీటర్ పామాయిల్, పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఇలా ఆరు నిత్యవసర సరుకులతో ఏర్పాటుచేసిన కిట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులు ఒకరు ఉంటే వెయ్యి, ఇద్దరు ఉంటే 2వేలు, ముగ్గురు మించి ఉంటే 3వేల చొప్పున నగదు పరిహారం వారి ఖాతాల్లో ఒకటో తేదీ లోపు జమ అవుతుందన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కూటమి నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ముందస్తు చర్యలతో తుఫాను నష్టం చాలావరకు నివారించగలిగామన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ పరిస్థితి పై నిరంతరం సమీక్షిస్తూనే ఉన్నారన్నారు. తుఫాను సమయంలో రోడ్లపై చెట్లు కూలితే, చిమ్మ చీకటిలో సైతం ప్రత్యేక బృందాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అరగంటలోపు రోడ్లపై చెట్టును తొలగించారని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే రాము పేరుకే అమెరికాలో ఉన్న పూర్తి అలర్ట్ గా ఉంటూ అందరినీ అప్రమత్తం చేయడంతో మిగిలిన ప్రాంతాల కంటే గుడివాడలో కొంత మెరుగ్గా ఉందని, కొద్దిపాటి విద్యుత్ ఇబ్బంది మినహా ఇతర సమస్యలేవీ లేకుండా పోయాయన్నారు. గతంలో నష్టం జరిగిన తర్వాత ప్రభావిత ప్రాంతంలో ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకులను చూసేవారమని, వారికి భిన్నంగా ఎమ్మెల్యే రాము, అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు ఎంతో సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. బాధితులకు గుప్పెడు అన్నం పెట్టని కొందరు కుసంస్కారులు ఏసీ గదుల్లో కూర్చొని సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టు పెట్టే వారు ప్రజలకు అవసరం లేదని, ఎమ్మెల్యే రాము లాంటి పని చేసే వ్యక్తులనే ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారన్నారు. అనంతరం గుడ్లవల్లేరు మండల తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, వెనిగండ్ల రామకృష్ణ (నాని) కూటమి నాయకులు బాధిత కుటుంబాలకు ఆరు సరుకులతో కూడిన నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు. గుడివాడలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, పార్టీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, గోకవరపు సునీల్, మజ్జడ నాగరాజు, లింగం ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, చిరంజీవి రెడ్డి, గోపాల స్వామి, నాగరాజు, శ్రీను, తోట మురళి, శివరామకృష్ణ, సురేష్ మంద పాటి, వర్మ తారకం, కాటూరి ఏసుపాదం, మార్గరాజ్, నిరసుబోసు, గోపాలస్వామి, ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, షణ్ముఖ రెడ్డి, గొర్రెల నరేంద్ర కుమార్, పాండురంగారావు, ఉబ్బులూరి ప్రసాద్, శ్రీనివాస్, మొగలూరి శివరామకృష్ణ, ముట్టే వెంకటేశ్వరరావు, బోరాడ మధుసూదన్ రావు, బొంబాయి శ్రీను, హరిబాబు, రఫీ, పలువురు అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## గుడివాడ అభివృద్ధిని జీర్ణించుకోలేని కొందరు.. సామాజికవేత్తల ముసుగులో ఎమ్మెల్యే పై దుష్ప్రచారం

### -తీవ్రంగా ఖండించిన కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..



**గుడివాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** వ్యక్తిగత దురుద్దేశంతో సామాజిక వేత్తలము అని చెప్పుకుంటూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీద చేస్తున్న ఆరోపణలను కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన గుడివాడలో మీడియాతో మాట్లాడుతూ సామాజిక వ్యక్తుల ముసుగులో రాజకీయ మాటలు మాట్లాడడం అది మీ యొక్క గౌరవ మర్యాదలకు శ్రేయస్కరం కాదు అనే విషయాన్ని ఆ వ్యక్తులు గుర్తించాలని అని సూచించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్థానికంగా తుఫాను సమయంలో లేనప్పటికీ గుడివాడ నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము లేరు అనే ఫీలింగ్ లేకుండా కూటమి నాయకులను అధికారులను సమన్వయం చేసి ప్రజలకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా చూశారని ఆయన పేర్కొన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి 25 కేజీలు బియ్యం కేజీ కందిపప్పు కేజీ ఉల్లిపాయలు కేజీ బంగాళదుంపలు కేజీ నూనె కేజీ పంచదార మరియు కుటుంబంలో ఒక్కరు ఉంటే వెయ్యి రూపాయలు కుటుంబంలో ఇద్దరు ఉంటే రెండు వేల రూపాయలు కుటుంబంలో ఇద్దరు కన్నా ఎక్కువగా ఉంటే మూడు వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వచ్చిన తర్వాత గుడివాడ నియోజకవర్గంలో ప్రజలు ఎన్నడూ చూడని అభివృద్ధిని నియోజకవర్గానికి ఆయన చేస్తున్నారని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని కొంత మంది వ్యక్తులు సామాజిక వేత్తలము అనే ముసుగులో ఇలాంటి దుష్ప్రచారం చేయటం వారికి శ్రేయస్కరం కాదు అని ఆయన తెలియజేస్తూ వారి యొక్క విమర్శలు వారి యొక్క విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

## మొబైల్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల ర్యాలీ



**గుడివాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** నేటి ఆధునిక సమాజంలో మొబైల్ అతివినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేస్తూ గుడివాడ -ఏలూరు రోడ్డులోని ఫాదర్ బియాంకి (ఆర్‌సి ఎం) పాఠశాల విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల యంగ్ స్టూడెంట్ మూమెంట్ ఆధ్వర్యంలో గుడివాడ పురవీధుల్లో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్లా కార్డులు చేత బూని విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నెహ్రూ చౌక్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ భాగ్య మాట్లాడుతూ సమాజంలో మొబైల్ అతివినియోగం వల్ల నేడు అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మొబైల్ అందుబాటులో ఉంచడం వల్ల వారిలో చదువు పట్ల ఆసక్తి లోపిస్తుందన్నారు. మొబైల్ వినియోగం వల్ల కొత్త పోకడలకు లోనే సమాజంలో అరాచకాలకు అత్యధిక అవకాశం లభిస్తుందన్నారు. అవసరానికి మించి మొబైల్ వినియోగాన్ని తగ్గించి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. పాఠశాల యంగ్ స్టూడెంట్ మూమెంట్ తరుపున తాము నేర్చుకున్న విషయాలను అందరికీ తెలియజేయాలన్న లక్ష్యంతో ర్యాలీ చేసినట్లు విద్యార్థులు అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పాఠశాల అధ్యాపకులు సిస్టర్ ధర్మా, జోష్ణ, విజయలక్ష్మి, అనిత, పీఈటీలు సింహాద్రి, వాసు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు పోటీలలో స్పోర్టివ్ స్పిరిట్‌తో పాల్గొనాలి..

● శ్రీ నందమూరి తారక రామారావు మెమోరియల్ కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు.. పోటీలలో పాల్గొన్న 120 మంది క్రీడాకారులు..



**గుడివాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కూడా స్పోర్టివ్ స్పిరిట్‌తో పాల్గొన్నాలని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం క్రీడా ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం నందు శ్రీ నందమూరి తారక రామారావు మెమోరియల్ కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు ఘనంగా ప్రారంభించబడినవి. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివారావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్ చేయాలంటే గుర్తువచ్చేది ఎన్టీఆర్ స్టేడియం.. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా అనుభజ్ఞులైన కోచ్‌లతో శిక్షణ ఇస్తూ క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చే విధంగా తయారు చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారన్నారు. అందులో ఒకరు ఏషియన్ గేమ్స్‌లో విజయం సాధించిన శిరోమణి.. తనే కాకుండా ఇక్కడ శిక్షణ తీసుకున్న వారిలో ఇద్దరు రైల్వేలో కూడా ఉద్యోగాలు సాధించినారు. ఈ పోటీలలో 120 మంది క్రీడాకారులు పాల్గొనడానికి వచ్చారు ప్రతి ఒక్కరూ కూడా స్పోర్టివ్ స్పిరిట్‌తో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వల్లభనేని లక్ష్మీవర ప్రసాద్, జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, పిన్నమనేని వెంకట రామయ్య, ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి వెంకటరావు, సెక్రటరీ వి. మల్లేశ్వరరావు, కృష్ణా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ మహమ్మద్ సైదా, స్టేడియం కమిటీ మేనేజర్ యమ్ సత్యనారాయణ, సిబ్బంది మరియు కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ

● తుఫాను బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది ● ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. మొంతా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. రామచంద్రపురం మండలం నరసరావుపేట, కె గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, అలాగే కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేం దుకు సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి పేదలు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు అప్రమత్తత, అనుభవంతో తుఫాను వల్ల ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కాపాడారని ప్రశంసించారు. అలాగే నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం తాసిల్దార్ మృత్యుంజయరావు, గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, ఎమ్మెస్ ఓ సోనీ ప్రియదర్శిని, రామచంద్రపురం రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, కవల నానాజీ, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, ఆయా గ్రామాల సర్పంచులు, రేవు శ్రీను పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన టెట్ ఫీజు తగ్గించాలి

● ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోట్ల శివ సత్యనారాయణ



**విస్సన్నపేట,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో టెట్ పరీక్ష ఫీజు వెయ్యి రూపాయ లుగా నిర్ణయించడం ప్రైవేటు టీచర్స్ లక్షలాది మందికి అదనపు భారం అని పెంచిన 250 రూపాయలను తగ్గించాలని ఎన్టీఆర్ జిల్లా ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొట్ల శివ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టెట్ కన్వీనర్ కృష్ణారెడ్డి కి పంపినట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఈ విషయంపై స్పందించి పరీక్ష ఫీజు ని యదార్ధంగా ఉంచవలసిందిగా కోరుతున్నామన్నారు.

## రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా "పీఎం శ్రీ" ఎయిర్ టూరిజం హెలికాప్టర్ సర్వీస్'

- దేశంలో అంతర్-రాష్ట్ర వాయు అనుసంధానాన్ని ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ అవతరించింది
- 70వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కొత్త విమానంలో ప్రయాణించనున్న మధ్యప్రదేశ్‌లో పర్యాటకం
- నవంబర్ 20 నుండి మూడు రంగాలలో రెగ్యులర్ కార్యకలాపాలు ప్రారంభం
- ఎంపీ టూరిజం బోర్డు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనా కింద సేవలు ప్రారంభం
- పర్యాటకానికి కొత్త కోణాన్ని అందించడానికి పర్యాటకులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి డా మోహన్ యాదవ్






**భూపాల్ (VARTHA PRABHA), అక్టోబర్ 31:** మధ్యప్రదేశ్ 70వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, రాష్ట్రం పర్యాటక రంగంలో ఒక అద్భుతమైన బహుమతిని అందుకోనుంది. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ నవంబర్ 1, 2025న భోపాల్‌లోని రాజా భోజ్ విమానాశ్రయంలో 'పీఎం శ్రీ ఎయిర్ టూరిజం హెలికాప్టర్ సర్వీస్'ను ప్రారంభిస్తారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్ర

## భీమవరం రూరల్‌లో కలెక్టర్ నాగరాణి పర్యటన..

- వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ చర్యలు
- ఉప్పుటేరులో పడవ ప్రయాణం
- ఆక్రమణల తొలగింపు, శాశ్వత పరిష్కారాల పై ఆదేశాలు







**భీమవరం, అక్టోబరు 31 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం రూరల్ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. గూట్లపాడు, కొత్తపూసలమ్మర్రు, డోంగపిండి, నాగిదిపాలెం, తొకతిప్ప గ్రామాల్లో నీరు నిలిచిన కారణాలు, ఉప్పుటేరు వెనుకనీటి ప్రభావం, ప్రజల ఇబ్బందులు పరిశీలించారు. వెంటనే ఉపశమన చర్యలు, భవిష్యత్తులో శాశ్వత పరిష్కారాల కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**ఉప్పుటేరు స్లూయిస్ పరిశీలన - పడవలో ప్రయాణం..** కలెక్టర్ నాగరాణి ఉప్పుటేరు కాలువలో పడవలో గంట పాటు ప్రయాణించి, లక్ష్మీపురం సమీపంలోని బొండడా డ్రైన్ వద్ద స్లూయిస్‌ను పరిశీలించారు. వెంటనే స్లూయిస్ పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నీటిపారుదల అధికారులకు ఆదేశించారు. అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ స్లూయిస్ సక్రమంగా పనిచేస్తే బొండడా, పరిసర ప్రాంతాల్లో నీటిమునిగే సమస్య తగ్గుతుందని చెప్పారు.

**ఆక్రమణల తొలగింపు, కాలువల పునరుద్ధరణపై దృష్టి..** గూట్లపాడు పరిసరాల్లోని కొతిమొగ్గ డ్రైన్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను స్థానికులు చూపించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి, కాలువల అసలు వెడల్పు గుర్తించి ఆక్రమణలను తొలగించాలని తహసీల్దార్, నీటిపారుదల అధికారులకు ఆదేశించారు. "ఇతరులకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలను సహించం" అని స్పష్టంగా తెలిపారు.

**ప్రజల సమస్యలు - తాగునీరు, విద్యుత్ సమస్యలపై చర్యలు..** కొత్తపూసలమ్మర్రు కాలనీలో ప్రజలు నీరు నిల్వ ఉండడం, తాగునీరు లేకపోవడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్న విషయాలను ప్రజలు వివరించారు. సర్పాల బెడద, స్లూయిస్ పనిచేయకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. కలెక్టర్ తక్షణ చర్యలు ప్రారంభించమని అధికారులకు ఆదేశించి, పరిస్థితి సాధారణం అయ్యే వం-కు పునరావాస కేంద్రాన్ని కొనసాగించాలని ఆర్డీవోకు సూచించారు.

**పాఠశాలలు, గ్రామాల్లో స్థల పరిశీలన..** డోంగపిండి జెడ్పీ హైస్కూల్‌లో నీటి మట్టం, కాలువల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. తర్వాత నాగిదిపాలెం లాక్ వద్ద పునరుద్ధరణ పనులను పరిశీలించి, అత్యవసరంగా మ-రమ్మత్తులు చేయమని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. నాగిదిపాలెం, రెడ్డిపాలెం, నాగేంద్రపురం గ్రామాల ప్రజలు తాగునీటి ట్యాంకులు నిర్మించాలని, అమృత సరోవర్ పథకంలో మైక్రో ఫిల్ట్రేషన్ పనులు పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ ఆ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు.

**ఆరోగ్య, విద్యుత్, మౌలిక వసతులకు ప్రాధాన్యం..** గొల్లవారితిప్ప గ్రామంలో స్థానికులు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్చాలని కోరారు. కలెక్టర్ సంబంధిత శాఖలను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొకతిప్పలో తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడాన్ని పరిశీలించి, శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం సిద్ధం చేయమని నీటిపారుదల శాఖకు సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ రవి రాంబాబు, నీటిపారుదల ఈఈలు యు. రమేష్, రుద్ర నరసింహ అప్పారావు, హౌసింగ్ ఏఈ వి. శశికుమార్, భీమవరం ఎంపీడీవో, డోంగపిండి సర్పంచ్ బొద్దు రేవతి, మాజీ సర్పంచ్ నాగిడి ముత్యాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బెజవాడ బార్ అసోసియేషన్ కు ఎంపీ నిధుల నుంచి 30 లక్షల కేటాయింపు

- ఎంపీ కేశినేని శివనాథ్ ను ఘనంగా సన్మానించిన బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు



**విజయవాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎంపీ కేశినేని శివనాథ్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల బెజవాడ బార్ అసోసియేషన్ భవనం ఆధునీకరణకు రూ.30 లక్షలు ఎంపీ నిధుల నుంచి కేటాయించిన సందర్భంగా శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ అసోయేషన్ కు తన సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజేయ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.భాషా, జనరల్ సెక్రటరీ క కనిశెట్టి వెంకట రంగారావు, న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, స్నేహ జైన్, ఆర్.రామకృష్ణ, చెన్నుపాటి ఉషారాణి, వి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో సామూహిక వేంకటేశ్వర స్వామి వారి వ్రతములు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు పుణ్య దంపతులచే ప్రతి నెల భక్తులకు పూజా సామాగ్రి ,పూలు, పండ్లు, పసుపు కుంకుమ ఇతర పూజా సామాగ్రి ఉచితంగా అందించి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి సామూహిక వ్రతాలు వైభవంగా ప్రారంభించారు. దేవాలయ ప్రధాన అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ఈ సామూహిక వేంకటేశ్వర వ్రత కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వ్రతంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలు సందర్శన





**జి.కొండూరు,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** మండలంలోని వెంకటాపురం, జి.కొండూరు గ్రామాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, కె.వి.కె శాస్త్రవేత్తలు మరియు జిల్లా వ్యవసాయ అధికారులు శుక్రవారం తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. వీరు క్షేత్రస్థాయిలో పంటల నష్ట తీవ్రతను, నివారణ చర్యలను రైతులకి సూచించారు.ప్రత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ముఖ్యంగా పంట చేలో నిలబడి ఉన్న అదనపు నీటిని తొలగించాలని, ఎండగా వున్న సమయంలో 1-2శాతం పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 మరియు బొరాక్స్ 1.5 గ్రాములు ఒక లీటర్ ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు.ముందు జాగ్రత్త చర్యగా 90 రోజుల పంటలో కాయ తెగులును నివారించడానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ (COC) ను 600 గ్రా/ఎకరానికి పిచికారీ చేయాలనీ,ఆకుల మీద వచ్చే మచ్చ తెగుళ్ళను నివారించడానికి కార్బెండజిమ్ ం మాంకో జెబ్ మిశ్రమాన్ని 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.ఆకుమచ్చ తెగులు కనపడితే ప్రొఫికనోజోల్ ఎకరానికి 200 మిల్లీ లీటర్లు పిచికారి చేయాలని సూచించారు.ప్రస్తుత వాతావరణంలో ఆశించే తెగుళ్ళను డ్రోన్ లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసుకొని పంటను కాపాడుకోవలసిందిగా రైతులకు అవగాహన కల్పించారు.క్షేత్ర సందర్శనలో డాక్టర్ ఏ.మనీ డిన్ వ్యవసాయ ఇంజనీరింగ్, లాం, ఆంగ్రూ , వ్యవసాయ జిల్లా అధికారి డి.ఎం.ఎఫ్ విజయ కుమారి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రవి కిషోర్, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ పి.యన్ శివ ప్రసాద్, డాక్టర్ ఎన్.రాజశేఖర్,స్థానిక వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

- సహకారం అందించిన అధికారులకు కృతజ్ఞతలు
- కోడూరులో ఉపముఖ్యమంత్రి పర్యటించడం సంతోషకరం.



**కోడూరు,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ముంథా తుపాన్ విపత్తును అధికారులు సహకారంతో ముందస్తు ఆలోచనతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, సహకార అందించిన అధికారులకు కూటమి నాయకులకు కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద స్థానిక పార్టీ నేతలతో కలిపి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోడూరు ప్రాంతానికి వచ్చి తుఫాను ప్రభావిత వరి పొలాలను పరిశీలించటం సంతోష కరమన్నారు. కోడూరు మండల దిగు ప్రాంతంలో ముంపుకు గురవుతున్న పడుతున్న పంట పొలాలను గూర్చి, అవుట్ పాల్స్ నిర్మాణం గూర్చి,విడియో ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి అవనిగడ్డ ఎమ్మెల్యే ,మచిలీపట్నం ఎంపీ తీసుకువెళ్లారన్నారు. నా బోర్డ్ నుంచి నిధులు మంజూరు కాగానే అవుట్ పాల్స్ నిర్మాణం చేపడతామని తెలిపారు. పునరావస కేంద్రాలకు విచ్చేసిన తీర ప్రాంత వాసులకు, నిత్యవసర సరుకులు, ఒక్కొక్కరికి 1000 నగదు అందిచడం జరుగుతుందన్నారు. స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించండి..

- 27% తగ్గకుండా ఐ. ఆర్. ప్రకటించండి.
- కాలానుగుణంగా కేంద్ర ప్రభుత్వం వలే డీ.ఏ.లను విడుదల చేయండి.
- ఉద్యోగులను ఆర్థిక సంక్షోభం నుండీ దూరం చేయండి.
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** ప్రతి 10 సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వం వేసే పిఆర్సి కమిషన్ సంవత్సరం ముందుగానే వేస్తుండగా మన ఆంధ్రప్రదేశ్లో పి ఆర్ సి అమలు కావలసిన తేదీ రెండు సంవత్సరాలు పూర్తయినా ఇంతవరకు పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయలేదని ఇంతకు ముందు ఏర్పాటు అయిన కమిషన్ను రద్దు చేసి కొత్త కమిషన్ ను నియమించకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని, కేంద్ర ప్రభుత్వంలో వలే మన రాష్ట్రంలో కూడా కాలానుగుణంగా వేతన సవరణ సంఘం(పి ఆర్ .సి)ప్రతి ఆరు నెలలకు ఒకసారి డి.ఏ. ను ఎలాంటి బకాయిలు లేకుండా విడుదల చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2023 జూలై నుండి అమలు కావలసిన పి ఆర్ సి రెండు సంవత్సరాల దాటినప్పటికీ పిఆర్సి కమిషన్ వేయకపోవడం పట్ల ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళనతో ఉన్నారని ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని భావనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి. ఆర్. సి. ని గడువు కంటే ఒక సంవత్సరం ముందుగానే వేయాల్సి ఉండగా మూడు సంవత్సరాల తర్వాత కూడా పిఆర్సి కమిషన్ వేయకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెరిగిన ధరల సూచికకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కరువు భత్యం ను విడుదల చేస్తుండగా మన రాష్ట్రంలో ఇంకా మూడు డిఏలు పెండింగ్లో ఉన్నాయని ఇలా సంవత్సరాల తరబడి కరువు భత్యం పెండింగ్లో ఉంచడం వలన డిఏ బకాయిలు పేరుకుపోయి ఇప్పుడు అవి 12 వేల కోట్ల కంటే అధికమయ్యాయని దీనివలన ప్రభుత్వానికి భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వలే కాలానుగుణంగా పిఆర్సి ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం ను వెంటనే ప్రకటించాలని తద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థిక సంక్షోభం నుండి బయట పడేయాలని విజ్ఞప్తి చేశారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ



**తిరువూరు,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో గత రెండు రోజుల నుంచి నివాసం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వారికి అలాగే రోజు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మరియు పట్టణ నాయకులు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇందిరాగాంధీ దేశానికి సేవలు మరువలేనివి



**తిరువూరు,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని రాజీవ్ కాంగ్రెస్ భవన్లో దేశ సమైక్యత కోసం పాటుపడిన ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 155వ జయంతి, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాస రావు.. ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి హోమ్ మంత్రి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన సారధ్యములో భారతదేశంలో 500 సంస్థానాలు కలిగిన నిజాం సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేస్తున్న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన దేశానికి ఎన్నో సేవలందించారు ఆ మహనీయుడిని స్మరించుకోవటం మన అందరి బాధ్యత ఉక్కు మహిళ భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మాజీ ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె చేసిన సంస్కరణలు దేశములో చిరస్థాయిగా నిలిచిపోయాయి ఆనాడు అమెరికా ఇందిరా గాంధీని బెదిరిస్తే నేను బెదిరేది లేదు మీరు ఏదైనా చేసుకోండి ఎదిరించి నిలిచిన వీర మహిళ ఆమె దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి బ్యాంకులు అందుబాటులోకి ఉండాలని బ్యాంకులను జాతీయం చేసిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వారు చేసిన సేవలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశ అభివృద్ధి ఎక్కడ చెందలేదు ఆర్ఎస్ఎస్ భావజాలాలను పెంచి పోషిస్తుంది నేటి యువతరం ఆలోచించాలి భారతదేశానికి మంచి పాలనందించే మంచి పార్టీని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## చిరంజీవి గిరిబాబుకు ఆశీస్సులు అందించిన గోటేటి



**విస్సన్నపేట,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు జన్మదినోత్సవం సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు లయన్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తమ ఆశీస్సులు అందించారు. టిడిపి గెలుపుకు దిక్సూచి వంటి మరువలేని మరపురాని మహోన్నతమైన వ్యక్తి మన గిరిబాబు అని ఆయన చెప్పారు. ఆపదలో ఉన్న వారికి తానున్నానని భరోసా ఇస్తూ విద్య వైద్యం బడులు గుడులు చర్చిలు మ-సీదులు అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఉదారంగా అందించిన కలియుగ దాన కర్ణుడు గిరిబాబు అని ఆయన తెలిపారు. మండలంలో అత్యధిక ఓటు బ్యాంకు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించేందుకు ప్రధాన కారణమైందని దానికి దయార్థ హృదయం కలిగిన గిరిబాబు అన్న విషయం సర్వత్ర తెలిసిందే అన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బిజెపి నాయకులు



**పెడన,అక్టోబరు 31 (వార్తాప్రభ) :** తుఫాను వల్ల జరిగిన నష్టానికి రైతుల వరిచేలు 20 రోజుల్లో పంట చేతికి వస్తుంది అనే సమయానికి తుఫాను పంటను నాశనం చేసింది. కొన్ని వరిచేలు పూర్తిగా మరికొన్ని పాక్షికంగా పాలు తాగే దశలో రైతులకు తీవ్ర నష్టం కలుగజేసింది. పెడన అసెంబ్లీ బంటుమిల్లి మండలం పెదపాండ్రాక గ్రామా ల్లో బీజేపీ నాయకులు శుక్రవారం పర్యటించారు. నష్టపోయిన వరిచేలను పరిశీలించడం జరిగింది. బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో వందలాది ఎకరాలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని పంట నష్టం నమోదులు ఎలాంటి అవకతవకలు జరగకుండా నిజంగా నష్టపోయిన రైతులకు పూర్తి న్యాయం జరగాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారిని కోరడం జరిగింది. పూర్తిగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 20000 చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే చిన్న సన్నకారు రైతులు జరిగిన నష్టం నుంచి కోలుకోవడం జరగదని భారతీయ జనతా పార్టీ పెడన అసెంబ్లీ ఇన్చార్జి మాగంటి గంగరాజు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188